PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 113, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 13 - జూన్ - 2026 , వెల రూ.5/-



పాలకులం సేవకులం..

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

# రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు

- ఏపీలో రెండేళ్ళు పూర్తి చేసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం
- గత ప్రభుత్వం మిగిల్చిన సవాళ్లను అధిగమించామన్న సీఎం
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే లక్ష్యమని వెల్లడి
- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

## రాష్ట్ర పునర్నిర్మాణం కోసం

# కూటమి ఏర్పడింది

### ప్రజాస్వామ్యంలో తుది నిర్ణేతలు ప్రజలే

- ప్రజల తీర్పే చరిత్రను మార్చింది.. ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది: పవన్ కల్యాణ్
- ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వ్యాఖ్య



అమరావతి: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని మిగతా 2 లో

## భారతీయ సిబ్బంది నౌకపై దాడి..

# అమెరికాకు భారత్ మరోసారి గట్టి నిరసన

48 గంటల్లో రెండోసారి అమెరికా దౌత్యాధికారిని పిలిపించిన భారత్



2లో

- ఒమన్ తీరంలో భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై దాడి
- గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికుల మృతి
- చర్చలు, దౌత్య పరిష్కారాల ద్వారానే ఉద్రిక్తతలు తగ్గాలని స్పష్టం



2లో

## అమెరికా క్షిపణి దాడిలో

# మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి...

- చంద్రబాబు తీవ్ర విచారం
- ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- దాడిలో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ సురేష్ మృతి
- మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు ప్రకటన
- మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు అధికారులకు ఆదేశాలు

రాయబార కార్యాలయంతో ఏపీ భవన్ నిరంతర మిగతా 2 లో

## హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--2 విస్తరణకు

# సహకారం అందించాలి

### హైదరాబాద్‌కు రూ.లక్ష కోట్లివ్వండి

- ★ హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల అభివృద్ధికి ఎం--6 టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయండి
- ★ నీతి ఆయోగ్ ముందు ప్రతిపాదించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ★ ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవానికి సహకరించాలని వినతులు
- ★ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తులుగా నిలుస్తున్న ఆరు మెట్రో నగరాల సమగ్ర అభివృద్ధికి ఎం--6 టాస్క్‌ఫోర్స్ పేరుతో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ నగరాలను ప్రపంచ ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు ఒక్కో మెట్రో నగరానికి రూ. లక్ష కోట్ల చొప్పున మొత్తం మిగతా 2 లో



2లో

## అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?

- ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీతో రక్తహీనతను నివారించవచ్చన్న అమిత్ షా
- 80 కోట్ల మందికి ఉచితంగా పోషకాలు నింపిన బియ్యం పంపిణీ
- 2028 డిసెంబర్ వరకు పథకాన్ని పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- ఈ పథకం కోసం రూ. 17,082 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం
- ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పోషకాలతో ఈ బియ్యం తయారీ



## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఖమ్మం బాలికకు హరీశ్ రావు పరామర్శ..

- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్
- ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి, భవనంపై నుంచి తోసివేత ఘటన
- తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు
- నిందితుడు గౌస్‌ను పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు
- బాధితురాలిని పరామర్శించిన హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో మిగతా 2 లో

## సముద్రాల్లో దాడులు.. భారత నావికుల రక్షణపై

# కేంద్రం కీలక ప్రకటన

భారత నావికుల భద్రత, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ప్రకటన



2లో

- ఒమన్ సమీపంలో 24 మంది భారతీయులతో ఉన్న నౌకపై క్షిపణి దాడి
- విదేశాంగ శాఖ, నౌకాదళంతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని వెల్లడి

## జగన్ పేరులో 'జీ' అంటే

# 'జెన్ జీ' కాదు.. గొడ్డలి..

### విధ్వంసమే ఆయన ఎజెండా: మంత్రి లోకేశ్

- రూ. లక్ష కోట్లతో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును ప్రారంభిస్తామన్న మంత్రి
- జగన్‌కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉందంటూ సెటైర్లు
- చిన్నప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ డీఎస్సీపై పగబట్టారని ఎద్దేవా
- ప్రజాప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో దాడులు, కబ్జాలు, హత్యలు లేవన్న లోకేశ్
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న మంత్రి



అమరావతి: రాయలసీమను 'రాయల్ సీమ'గా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం రూ.లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో 'మిషన్ రాయలసీమ' ప్రాజెక్టును చేపట్టబోతున్నామని మిగతా 2 లో

## 'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు?

# ఆ పార్టీలు విలీనం కానున్నాయా?

- కాంగ్రెస్‌లోకి తిరిగి చేరే అంశంపై టీఎంసీ, ఎన్సీపీ-ఎస్పీ చుట్టూ చర్చ
- మమతా, శరద్ పవార్ విలీనానికి సిద్ధమంటూ నానా పటోలే వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతిపక్ష ఐక్యతకు కాంగ్రెస్ నేతల పిలుపు
- సోనియా, రాహుల్‌తో మమతా-అభిషేక్ భేటీల తర్వాత ఊహాగానాలు
- విలీన ప్రతిపాదన వస్తే టీఎంసీ నుంచే రావాలని కాంగ్రెస్ స్పష్టీకరణ



ఢిల్లీ: దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి వేదిక సిద్ధమవుతోందా? ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రాంతీయ పార్టీలను స్థాపించిన నేతలు మళ్లీ అదే గూటికి చేరబోతున్నారా? ఈ ప్రశ్నలే ప్రస్తుతం మిగతా 2 లో

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై

# సిట్ విచారణ జరిపించండి

### ప్రతి అంశానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందన్న కేటీఆర్

- మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య
- పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు మిగతా 2 లో

## ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా మస్క్..

# ఆయన సంపద భారత జీడీపీలో నాలుగో వంతు!



2లో

- 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరిన సంపద
- స్పేస్‌ఎక్స్ ఐపీఓతో సంపదలో భారీ పెరుగుదల
- తైవాన్ జీడీపీ కంటే ఎక్కువ ఆస్తులు
- స్పేస్‌ఎక్స్ వాటా విలువే 866 బిలియన్ డాలర్లు
- ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానం

## జగ్గంపేట పోలీసుల యోగా సాధన..
## ఆరోగ్యమే మహాభాగ్యమని సీఐ తిరుపతిరావు సూచన,



కాకినాడ జిల్లా,జగ్గంపేట జూన్ 12 నేటి శుభోదయ: కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జగ్గంపేటలో యోగా కార్యక్రమం నిర్వహించారు.జగ్గంపేట డిగ్రీ కళాశాల, కాపు కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావు, గండేపల్లి ఎస్సై యువి. శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్‌తో పాటు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొని వివిధ యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా సీఐ బి. తిరుపతిరావు మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును అందించే అమూల్యమైన జీవన విధానమని తెలిపారు. ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.వివిధ యోగాసనాల ద్వారా శరీర దృఢత్వం, వశ్యత పెరుగుతాయని, కండరాలు బలపడతాయని వివరించారు. అలాగే క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.పోలీస్ సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు ఇటువంటి యోగా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.

# జజగ్గంపేట వైకాపాలో వర్గపోరు..
# పాఠంశెట్టి సూర్యచంద్ర వైపు అధిష్టానం చూపు!

**జగ్గంపేట వైకాపాకు కొత్త నాయకత్వం.. పాఠంశెట్టి సూర్యచంద్రతో మంతనాలు.ప్రజా పోరాటాలతో గుర్తింపు పొందిన సూర్యచంద్రపై అధిష్టానం దృష్టి.సూర్యచంద్ర తో సజ్జల సంప్రదింపులపై రాజకీయ వర్గాల్లో చర్చ.జగ్గంపేట వైకాపాలో మార్పుల సంకేతాలు.. సూర్యచంద్ర ఎంట్రీపై ఊహాగానాలు**

కాకినాడ జిల్లా,జగ్గంపేట, జూన్ 12 నేటి శుభోదయ:ఒకప్పుడు మెట్ట రాజకీయాలను శాసించిన జగ్గంపేట నియోజకవర్గం ప్రస్తుతం రాజకీయంగా నిశ్శబ్దంగా మారింది. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ బలంగా కొనసాగుతుండగా, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం అంతర్గత విభేదాలతో సతమతమవుతోంది. పార్టీ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.2024 వరకు ఎమ్మెల్యేగా ఉన్న జ్యోతుల చంటిబాబు వర్గానికి, ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోట నరసింహం వర్గానికి మధ్య నెలకొన్న విభేదాలు పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇరు వర్గాల ఆధిపత్య పోరులో పార్టీ శ్రేణులు నలిగిపోతున్నాయని, కొందరు కార్యకర్తలు తెలుగుదేశం, జనసేన పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.నియోజకవర్గంలో వైకాపా చేపట్టే కార్యక్రమాలు, ఆందోళనలకు ఆశించిన స్థాయిలో స్పందన లభించడం లేదని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. చంటిబాబు లేదా తోట నరసింహం



పిలుపులకు మద్దతు ఇస్తే మరో వర్గం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందనే భావనతో కార్యకర్తలు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

### పాఠంశెట్టి సూర్యచంద్రతో మంతనాలు

ఇదిలా ఉండగా, నియోజకవర్గంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన పాఠంశెట్టి సూర్యచంద్ర వైపు వైకాపా అధిష్టానం దృష్టి సారించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం జగ్గంపేటలో అధికార కూటమి వైఫల్యాలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న వ్యక్తిగా సూర్యచంద్ర గుర్తింపు పొందారు.గతంలో జనసేన పార్టీ తరపున నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పనిచేసిన ఆయన, ఎన్నికల ముందు పార్టీ నుంచి వైదొలిగి స్వతంత్ర రాజకీయ ప్రయాణం కొనసాగిస్తున్నారు. సామాజిక వర్గ పరంగా పట్టుతో పాటు అవినీతి రహిత నాయకుడిగా ఉన్న పేరును వైకాపా తమకు అనుకూలంగా మలచుకోవచ్చని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.ఇప్పటికే వైకాపా కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి, సూర్యచంద్రతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. అయితే ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.జగ్గంపేటలో బలహీనపడుతున్న పార్టీని గాడిలో పెట్టేందుకు వైకాపా అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### సూర్యచంద్ర ఎంట్రీపై ఊహాగానాలు

సూర్యచంద్ర వైకాపాలో చేరనున్నారా చేరితే ఆయనకు ఎలాంటి బాధ్యతలు లేదా పదవులు అప్పగించే అవకాశముంది? అనే ప్రశ్నలు ప్రస్తుతం నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇప్పటికే ఒకే పార్టీలో రెండు వర్గాలు ఉన్న నేపథ్యంలో, సూర్యచంద్రకు పార్టీలో స్థానం కల్పించే విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తిగా మారింది. జగ్గంపేటలో బలహీనపడుతున్న పార్టీని గాడిలో పెట్టేందుకు వైకాపా అధిష్టానం కొత్త వ్యూహంతో ముందుకు వస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# " ఎబోలా అలర్ట్ - భయం వద్దు, జాగ్రత్తలు ముద్దు

### స్వీయ నియంత్రణనే రక్ష

విశాఖపట్నం, నేటి శుభోదయ ::: కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో వణికిస్తున్న ఎబోలా ప్రపంచవ్యాప్తంగా కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చినా స్వీయ నియంత్రణలోకి వెళ్లాలని సూచించింది. భారత్ లో ఇప్పటివరకు ఎబోలో కేసులు ఏవీ నిర్ధారణ కానప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. మనకు రాదులే అనే నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు తీసుకోవటం కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే పుకార్లు నమ్మకుండా.. ప్రభుత్వ సూచనలు పాటించడం అవసరమని చెబుతున్నారు. భయాన్ని వీడి, జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎబోలా ముప్పు నుంచి తప్పించుకోవచ్చని భరోసా ఇస్తున్నారు. అనుమానం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్ళటం మంచిదని సూచిస్తున్నారు. ఇటీవల సుడాన్ నుండి హైదరాబాద్ కు వచ్చిన ఇద్దరికి లక్షణాలు కనిపించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎబోలా పట్ల అలర్ట్ అయ్యారు. ఎబోలా లక్షణాలు పసిగట్టడం, దాదాపు 21 రోజులు స్వీయ నియంత్రణలోకి వెళ్ళటం మంచిదని చెబుతున్నారు. కల్లోలం సృష్టించిన కరోనా వైరస్ ను ఎదుర్కోవడం ద్వారా ఎన్నో అనుభవాలను, సంసిద్ధతను మన దేశం తెలుసుకుంది. ఎబోలా పట్ల భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం. పరిశుభ్రత చర్యలు పాటించడం, రోజుకి నాలుగు సార్లు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. మాంసాహారులు బాగా ఉడికించి తినడం శ్రేయస్కరం. ఈ నేపథ్యంలో ఎబోలా పట్ల అవగాహనకు, లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ఎబోలా "బుండిబుగ్యో" వైరస్ కోసం వైద్య సేవలు అందించేందుకు అవసరమైతే ప్రతి జిల్లాలో ఎబోలా అత్యవసర వార్డును కూడా ఏర్పాటు చేస్తే మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భయం వద్దు, జాగ్రత్తలే ముద్దు అనే భావనతో ముందుకు సాగాలి.

– ఎబోలా ను ఎదుర్కోవడం ఎలా

ఎబోలా వ్యాధి అనేది మానవులలో వచ్చే ఒక తీవ్రమైన, ప్రాణాంతకమైన అనారోగ్యం.మూడు వేర్వేరు వైరస్‌లు పెద్ద ఎత్తున ఎబోలా వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇవి ఎబోలా వైరస్, సుడాన్ వైరస్, బుండిబుగ్యో వైరస్.

ఎబోలా వ్యాధిలో సగటు మరణాల రేటు సుమారు 50శాతంగా ఉంది. గత వ్యాప్తిలలో మరణాల రేట్లు 25--90శాతం మధ్య మారుతూ వచ్చాయి.ఆమోదించబడిన టీకాలు, చికిత్సలు కేవలం ఒక వైరస్ (ఎబోలా వైరస్)కు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన బుండిబుగ్యో వైరస్ తదితర వాటికి మందులు అభివృద్ధి దశలో ఉన్నాయి.



– వ్యాప్తి నియంత్రణ ఎలా

వ్యాప్తి నియంత్రణ అనేది రోగులకు అందించే సహాయక సంరక్షణ, సంక్రమణ నివారణ, నియంత్రణ, వ్యాధి పట్ల నిఘా, కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయోగశాల సేవలు, సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు, అవసరమైతే టీకాలు వేయడం, వంటి అనేక చర్యలపై ఆధారపడి ఉంటుంది.

ఎబోలా వ్యాధి అనేది ఫిలోవిరిడే కుటుంబంలోని ఆర్థోఎబోలావైరస్ జాతికి చెందిన వైరస్‌ల వల్ల వస్తుంది. ఇప్పటివరకు ఆరు రకాల ఆర్థోఎబోలావైరస్‌ను గుర్తించారు. వీటిలో మూడు పెద్ద వ్యాప్తికి కారణమవుతాయని తెలిసింది.ఎబోలా వైరస్ వ్యాధి (ఈవిడి )కి కారణమయ్యే ఎబోలా వైరస్ (ఈ బిఓవి ),సుడాన్ వైరస్ వ్యాధి (ఎస్ వి డి )కి కారణమయ్యే సుడాన్ వైరస్ (ఎస్ యుడి వి ),బుండిబుగ్యో వైరస్ (బీడీబీవీ ) కారణమవుతుంది బుండి బుగ్యో వైరస్ వ్యాధి (బీవీడీ )కి. ఎబోలా వ్యాధి మొదటిసారిగా 1976లో రెండు ఏకకాల వ్యాప్తిలలో సంభవించింది. ప్రస్తుత దక్షిణ సూడాన్‌లోని నజారాలో సూడాన్ వైరస్ వ్యాధి కాగా, రెండవ వ్యాప్తి ప్రస్తుత డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని యంబుకులో బుండిబుగ్యో వైరస్ జరిగింది. ఈ రెండవ వ్యాప్తి ఎబోలా నదికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో సంభవించింది, ఆ నది పేరు మీదుగానే ఈ వ్యాధికి ఆ పేరు వచ్చింది. ఎబోలా కొన్ని వైరస్ లకు టీకాలు, చికిత్సలు ఉన్నప్పటికీ, ఎస్ వి డి లేదా బీవీడీ నేటి బుండిబుగ్యో వైరస్ వంటి ఎబోలా వ్యాధులకు ఆమోదించబడిన టీకా లేదా చికిత్స ఏదీ లేదు. ప్రతిపాదిత మందుల ఉత్పత్తులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

– ఒకరి నుండి ఒకరికి వ్యాధి ప్రబలడం

టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు ఆర్థోఎబోలావైరస్‌కు సహజ ఆతిథేయ జీవులని భావిస్తున్నారు . అనారోగ్యంతో లేదా చనిపోయి ఉన్న లేదా వర్షారణ్యాలలో కనిపించే పండ్ల గబ్బిలాలు, చింపాంజీలు, గొరిల్లాలు, కోతులు, అడవి జింకలు లేదా ముళ్ళపందులు వంటి సోకిన జంతువుల రక్తం, స్రావాలు, అవయవాలు లేదా ఇతర శరీర ద్రవాలతో ప్రజలు దగ్గర గా ఉన్నప్పుడు ఈ వైరస్ మానవ జనాభాలోకి ప్రవేశించగలదు. అడవిలో ఉండే పెద్ద గబ్బిలాలు ఎబోలా వైరస్ కు మూలం. అవి కొరికిన పండ్లు తిన్నా.. గబ్బిలాలను వేటాడి మాంసాహారంగా తిన్నా ఎబోలా వస్తుంది. ఆఫ్రికాలో ఇలానే మొదలైంది.గాయపడిన చర్మం లేదా శ్లేష్మ పొరల ద్వారా ప్రత్యక్ష సంపర్కం వల్ల ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి ఈ వైరస్ సోకవచ్చు అని వైద్య నిపుణులు చెపుతున్నారు. బుండిబుగ్యో వైరస్ అయితే రక్తంలో వైరస్ ఉన్నంత కాలం వారు ఇతరులకు వ్యాధిని అంటించగలరు.ఎబోలా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నప్పుడు ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది తరచుగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అంటువ్యాధి నివారణ జాగ్రత్తలను కఠినంగా పాటించనప్పుడు, రోగులతో సన్నిహితంగా ఉండటం ద్వారా ఇది సంభవిస్తుంది.బుండిబుగ్యో వైరస్ తో మరణించిన వ్యక్తి మృతదేహంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న, ఖనన కార్యక్రమాలు చేసిన కూడా ఎబోలా వ్యాధి వ్యాప్తికి దోహదం చేస్తాయి.సంక్రమణ నుండి లక్షణాలు కనిపించే వరకు ముఖ్యం గా బుండిబుగ్యో వైరస్ కాల వ్యవధి 2 రోజుల నుండి 21 రోజుల వరకు వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని బట్టి రోగం బయటపడుతుంది.

– ఎబోలా వ్యాధి లక్షణాలు

ఎబోలా వ్యాధి లక్షణాలు అకస్మాత్తుగా కనిపించవచ్చు.వాటిలో జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి ఉంటాయి. వీటి తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది ఈ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.రక్తస్రావం ఒక సాధారణ లక్షణం అనే భావన ఉన్నప్పటికీ, ఇది అంత తరచుగా జరగదు. వ్యాధి ముదిరిన దశలో సంభవించవచ్చు. కొంతమంది రోగులలో వాంతి, మలంలో రక్తం పడటం, ముక్కు, చిగుళ్ళు నుండి రక్తస్రావంతో సహా అంతర్గత, బాహ్య రక్తస్రావం జరగవచ్చు. సూదులు చర్మాన్ని గుచ్చిన ప్రదేశాలలో కూడా రక్తస్రావం జరగవచ్చు.

– రోగ నిర్ధారణ

ఎబోలా వ్యాధిని మలేరియా, టైఫాయిడ్ జ్వరం, షిగెల్లోసిస్, మెనింజైటిస్, ఇతర వైరల్ హెమరేజిక్ జ్వరాల వంటి ఇతర అంటు వ్యాధుల నుండి వైద్యపరంగా వేరు చేసి గుర్తించడం కష్టం.ఎందుకంటే వ్యాధి యొక్క ప్రారంభ దశలో లక్షణాలు ఒకేలా ఉంటాయి.

– చికిత్స

సంవత్సరాలుగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ ), దాని భాగస్వాములు, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను ఎలా అందించాలి. వారు బ్రతికే అవకాశాలను ఎలా పెంచాలి అనే విషయాలను వివరించే మార్గదర్శకాలను, శిక్షణను అభివృద్ధి చేశాయి. ఇదే ఆప్టిమైజ్డ్ సపోర్టివ్ కేర్ అని పిలువబడింది. రోగిని కోలుకోవడానికి ఉత్తమ మార్గంలో ఉంచే ఇతర విధానాలను కవర్ చేస్తుంది.ప్రమాద కారకాలపై, వ్యక్తులు తీసుకోగల రక్షణ చర్యలపై అవగాహన పెంచడం మానవ వ్యాప్తిని తగ్గించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ప్రమాదాన్ని తగ్గించేందుకు వీలుగా అనేక అంశాలపై దృష్టి పెట్టాలి. ఎబోలా రోగులతో దగ్గరి శారీరక సంబంధాన్ని నివారించాలి. త్వరితగతిన సంరక్షణ అందించడానికి, ఇంట్లో వ్యాధి వ్యాప్తిని నివారించడానికి, రోగులను నిర్దేశిత చికిత్సా కేంద్రంలో వేరుగా ఉంచాలి.ప్రజలకు వ్యాధి గురించి, అలాగే దాని వ్యాప్తిని ఎలా నియంత్రించాలో అనే విషయంపై పూర్తి అవగాహన ఉండాలి. వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా మరణించిన వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు మెడికల్ టీమ్ సహాయం తో నిర్వహించడం , ఎబోలా వ్యాధి సోకిన వారితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి 21 రోజుల పాటు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా, ఆరోగ్యవంతులను రోగుల నుండి వేరు చేయడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సంరక్షణ అందించడం వంటివి ఉన్నాయి. మంచి పరిశుభ్రతను, శుభ్రమైన వాతావరణాన్ని పాటించడం కూడా చాలా ముఖ్యం.

ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడం ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల వ్యాధి నిర్ధారణతో సంబంధం లేకుండా, వారికి చికిత్స అందించేటప్పుడు ఎల్లప్పుడూ ప్రామాణిక జాగ్రత్తలు తీసుకోవాలి . వీటిలో ప్రాథమిక చేతి పరిశుభ్రత, శ్వాసకోశ పరిశుభ్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల వాడకం (వ్యాధి సోకిన పదార్థాల తుంపరలు లేదా ఇతర స్పర్శను నివారించడానికి), సురక్షితమైన ఇంజెక్షన్ పద్ధతులు మరియు సురక్షితమైన, గౌరవప్రదమైన మెడికల్ బృందంచే ఖనన పద్ధతులు ఉన్నాయి.ఎబోలా వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్న లేదా నిర్ధారించబడిన రోగులకు చికిత్స అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల రక్తం, శరీర ద్రవాలతో పాటు, దుస్తులు, పరుపుల వంటి కలుషితమైన ఉపరితలాలు లేదా వస్తువులతో సంబంధాన్ని నివారించడానికి అదనపు అంటువ్యాధి నియంత్రణ చర్యలను పాటించాలి.

– ప్రాణాలతో బయటపడిన వారి సంరక్షణ

కోలుకున్న వారందరికీ, వారి భాగస్వాములకు, కుటుంబాలకు గౌరవం, మర్యాద, కరుణ చూపించాలి. ఆర్థోఎబోలావైరస్ పరీక్షలో నెగటివ్ వచ్చిన కోలుకున్న రోగులను ఐసోలేషన్‌లో ఉంచవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ ) సిఫార్సు చేస్తోంది. కోలుకున్న వారు వైద్యపరమైన, మానసిక



పరిణామాల (సీక్వెలే) రెండింటితోనూ బాధపడవచ్చు. ఈ పరిణామాలను తగ్గించడానికి సంరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం , సమాజంలో తిరిగి కలవడానికి మద్దతు ఇవ్వడం, కౌన్సెలింగ్, బయోలాజికల్ పరీక్షలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభావిత దేశాలను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారిపై నిఘా ఉండాలి, అంతర్జాతీయ విమానాశ్రయాలు ట్రాన్సిట్ హాల్టిలో వ్యాది కి గురికావచ్చు, కాని ఎయిర్ పోర్టు లో గంటల్లో వ్యాధి లక్షణాలు కనబడకపోవచ్చు. 21 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ఆర్థిక ఇబ్బందుల రిత్యా ముందు జాగ్రత్త పేరుతో విదేశాల నుంచి వచ్చే వారిని 21 రోజులు కోరంటైన్ ( ఎవరిని కలవకుండా ) పెట్టడం సాధ్యం కాదు గడచిన 21 రోజుల్లో వ్యాధి గురి అయినా తెలియక ఇతరులతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా సహజంగా జీవించడం కూడా వ్యాధి విస్తరణకు మూల కారణం అవుతుంది. మనకు సంబంధం లేకుండా ఎక్కడో దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది కాని ధరల పెరుగుదలతో మనమందరం ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నాం. రాబోయే రోజుల్లో ఇలాంటి వైరస్ పట్ల ఎవరికి వారు ఎప్పటికప్పుడు ఆరోగ్య సంస్థ సూచనలను పాటిస్తూ చాలా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద గబ్బిలాలు ఉన్న అటవీ ప్రాంతాలు, పడుపాడిన భవనాలు, గబ్బిలాలు ఉన్న ఏరియాకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత స్వీయ నియంత్రణనే ఆరోగ్య రక్ష.

డా యం. అర్. యన్. వర్మ, సీనియర్ జర్నలిస్ట్, సెల్ : 9848069524.

## 'మీ సమస్య మా బాధ్యత'గా చేపట్టిన
## జనతా వారధి కార్యక్రమంలో పోటెత్తిన అర్జి దారులు..!!

**ప్రజా సమస్యల స్వీకరించిన రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి..**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి శుక్రవారం ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అనేక మండలాల నుండి ప్రజలు వారి వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు, విద్యుత్, భూ సమస్యలు, గ్రామాలలో అభివృద్ధి పనులు పై వినతులను స్వీకరించడం జరిగింది. విద్యుత్ మరియు నీటి సమస్యలపై అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరిత గతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. మీ సమస్య మా బాధ్యతగా చేపట్టిన జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి పార్టీ కృషి చేస్తుందని దీనిని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర .జనత వారధి కన్వీనర్ శివరామరాజు యానా పు. స్వామి సూరి కిరణ్ బండి సత్యప్రసాద్. మీనాక్షి రెడ్డి. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో

**డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు ఈరోజు విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు గంగ భవాని అధ్యక్షతన జరగగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి అప్పారావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిటికెన భాస్కరరావు, కొవ్వాడ రాజేంద్రప్రసాద్, కంచుమర్తి దుర్గాప్రసాద్, బాలిన వెంకటేశ్వరరావు, చిటికెన శ్రీనివాస్, చిటికెన గోపాలకృష్ణ, మట్టా రామచంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బాలాంజనేయులు



శ్రీ సత్యసాయి జిల్లా, నేటి శుభోదయ ::: శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండల తాసిల్దార్ గా శుక్రవారం బాలాంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎటువంటి అవకతవకులకు చోటు లేకుండా కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యల గురించి ఏ సమయంలో వచ్చిన తాను ఎల్లప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంటానని ప్రజల పట్ల ఎలాంటి అలసత్వం వహించకుండా కృషిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తాసిల్దార్ బాలాంజనేయులు తెలియజేశారు.

## పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**– విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపల్ పరిపాలనా యంత్రాంగం పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు శాతాన్ని, ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కార ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. విధులకు ఆలస్యంగా వచ్చే వారిపై, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పుట్టపర్తి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీల పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.'స్పందన', ఇతర ప్రజా ఫిర్యాదుల విభాగాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని గడువు లోపల నాణ్యతతో పరిష్కరించాలని, దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న సిమెంట్ రహదారులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయ వనరులు, పన్నుల వసూళ్ల ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల అడ్డుకట్టకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**– ధర్మవరం రైల్వే స్టేషన్ పరిసరాల్లో**

**ప్రత్యేక డ్రోన్ ద్వారా పర్యవేక్షణ : టూ టౌన్ సీఐ రెడ్డప్ప**



శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం, నేటి శుభోదయ :::జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలు, జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలు, ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించి నేరాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.శుక్రవారం ధర్మవరం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో టూ టౌన్ సీఐ రెడ్డప్ప తన సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు భంగం కలిగించే అంశాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు.డ్రోన్ నిఘా ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.ప్రజల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే డయల్-100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, ఈ క్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ రెడ్డప్ప తెలిపారు.



## 'వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై వేధింపులు మానుకోవాలి..'

– కార్యకర్తల జోలికొస్తే ఉపేక్షించం..!! – వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమం ముగింపు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కం పూడి రాజా హెచ్చరిక

– వైయస్ఆర్ సిపి ర్యాలీతో కోలాహలంగా మారిన రాజానగరం..




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);అధికారం మదంతో కూటమి ప్రభుత్వ నేతలు వైయస్ఆర్ సిపి కార్యకర్తల పై వేధింపులు మానుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాజాన గరం మాజీ ఎమ్మెల్యే జక్కం పూ డి రాజా హెచ్చరించారు .'వెన్నుపోటు కు రెండే ళ్లు' కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం రాజానగరంలో నిర్వహిం చిన ర్యాలీకి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. సూర్యారావుపేట నుంచి రాజానగరం వెళ్లే రోడ్డు అంతా కోలాహలంగా మా రింది. రోడ్లన్నీ వైయస్ఆర్ సిపి కార్యకర్తలతో కిక్కిరిశా యి.కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలు వైఫల్యాలపై వైయస్ఆర్ సీపీ శ్రేణులు కదం తొక్కా యి.సూర్యారావుపేట దుర్గమ్మ గుడి దగ్గర నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సాయిబాబా ఆలయం, గాంధీ బొమ్మ సెంటర్ మీదు గా రాజానగరంలోని వైఎస్ ఆర్ విగ్రహం వద్దకు చేరు కుంది. కూటమి ఇచ్చిన అబద్ధపు హామీలకు సంబం ధించిన ఫ్లెక్సీలు, ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రాజా ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు జాతీయ రహదారి పై అర్ధ నగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో ప్రచారం తారస్థాయిలో ఉందని, ప్రజలకు చేసింది మాత్రం శూన్యం అన్నారు. ఏ విధంగా దోపిడీ చేయాలన్న లక్ష్యంగానే పని చేస్తున్నారని ఆరోపించారు. ఈ దుర్మార్గపు పాలనపై పోరాటం సాగిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ కి పట్టం కట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకు పట్టు చీరలు పెడతామం టూ, బంగారు మంగళ సూత్రాలు అందిస్తామం టూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చొక్కా ప్యాంటు కూడా ఎత్తుకెళ్లిపోయే పరి స్థితిలో ఉందనే అర్ధనాగన్న ప్రదర్శన చేశామన్నారు. కూటమీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అమలాపురం పార్ల మెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ పరిశీలకు రాలు జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ.. తాము ఓడిన నెగ్గిన ఎప్పుడు జనంలోనే ఉంటామని, జనం కోసమే తమ కుటుంబం పనిచేస్తుందని ప్రకటించారు. మాజీ మంత్రి జక్కం పూడి రామ్మోహన్ రావు స్ఫూర్తితో నా బిడ్డలకు ధైర్య,సాహసాలు, జనానికి మంచి చేయడం నేర్పించిన సామాన్యమైన తల్లిని అంటూ విజయలక్ష్మి చేసిన వ్యాఖ్యలకు పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్ని నిచ్చాయి. తాగడానికి కూడా గుక్కెడు నీళ్లు దొరక్క అనేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ఏ పేదవాడికి పింఛన్ ఇవ్వ లేదని, ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని దుయ్య బట్టారు. సుగాలి ప్రీతి కేసును తమ రాజకీయ ప్రచార కోసం వాడుకున్న ఘనత కూటమీదేనన్నారు.కూటమి ప్రభుత్వం పై ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టెక్ పాఠశాల, కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

: విద్యార్థి సంఘాల డిమాండ్




తాడిపత్రి జూన్ 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక పట్టణంలోని "టెక్ పాఠశాల మరియు కళాశాల" యాజమాన్యం ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి, చట్టవిరుద్ధంగా విద్యాసంస్థలను నిర్వహిస్తోందని అఖిల భారత విద్యార్థి సమైక్య మరియు అఖిల భారత విద్యార్థి బ్లాక్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తున్న సదరు సంస్థపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాడిపత్రి మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి నరసింహ యాదవ్, అఖిల భారత విద్యార్థి బ్లాక్ డివిజన్ కార్యదర్శి మాలగుండ్లపల్లి సుకృతు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల మరియు ఇంటర్మీడియట్ కళాశాలలకు వేర్వేరు ప్రాంగణాలు, ప్రత్యేక గుర్తింపులు ఉండాలని పేర్కొన్నారు. అయితే సదరు విద్యాసంస్థ యాజమాన్యం తమ వాణిజ్య ప్రయోజనాల కోసం ఒకటో తరగతి పిల్లల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరినీ ఒకే ప్రాంగణంలో ఉంచి నడుపుతోందని ధ్వజమెత్తారు. దీనివల్ల చిన్న పిల్లల భద్రతకు ముప్పు వాటిల్లడమే కాకుండా, విద్యా సంస్థల్లో క్రమశిక్షణ దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే ఆటస్థలం, ఒకే రకమైన మరుగుదొడ్లను వినియోగించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుతో, భద్రతతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న సదరు విద్యాసంస్థపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఒకవేళ అధికారులు స్పందించకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య పట్టణ కార్యదర్శి రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూర్య, అఖిల భారత విద్యార్థి బ్లాక్ నాయకులు యుగంధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## "అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసిపి ర్యాలీలు

: ఎమ్మెల్యే బొలిశెట్టి"



పెంటపాడు జూన్ 12 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైసిపి నేతలు వెన్నుపోటు అంటూ తప్పుడు ప్రచారంతో ర్యాలీలు చేస్తున్నారని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో శుక్రవారం మీభూమి-మీ హక్కు కార్యక్రమంలో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అవినీతి,అక్రమాలను ప్రజలు ఎన్నటికీ మరచిపోరని అన్నారు. జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లటమే లక్ష్యం గా తప్పుడు ర్యాలీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే ర్యాలీలు ఎందుకు చేస్తున్నారని వైసీపీ నేతలను ప్రజలు నిలదీయాలని కోరారు. వైసిపి హయాంలో దర్శిపర్రు, జువ్వలపాలెం గ్రామాల్లో పంటలను ఈ క్రాప్ నమోదు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి పూర్తి యాజమాన్య హక్కులతో రాజముద్రతో పాస్ పుస్తకాలను అందించామని తెలిపారు.ఐదేళ్లలో రోడ్ల గుంతలు కూడా పూడ్చ లేని అసమర్థ పాలన చేసిన వైసిపి నేతలు ఇప్పుడు రోడ్లపై ధర్నాలు చేయటం సిగ్గుచేటని అన్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.మంచి పాలనను ప్రజలు గుర్తించి ప్రోత్సాహించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ(సర్)కార్యక్రమంలో అన్ని పార్టీలవారు పాల్గొని వంద శాతం సమగ్రంగా జరిగే విధంగా బాధ్యత వహించాలని కోరారు.కుటుంబ సభ్యుల ఖచ్చితమైన సమాచారం ఇచ్చి ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యారావు, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎండిఓ రామ్ ప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుల్లా బాబి, ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్, మాజీ సర్పంచ్ కోలా శేషవేణి, కోలా మార్కండేయులు, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు పెదబాబు, వాడపల్లి సుబ్బరాజు, మద్దాల మణికుమార్, పసుమర్తి రామ్ లక్ష్మణ్, సిద్ధా వీరన్న, బేతిన గిరిధర్, పసల కొండ, శనగన రాంబాబు గౌడ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పాలూరి భూపాల్, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, పాలూరి బోరయ్య,తోట నిరీక్షణ రావు, పాలూరి వెంకన్న, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాగ్రేస్వరము మండల ప్రజా పరిషత్ స్కూల్లో నూతన విద్యార్థులను చేర్పించిన ప్రధానోపాధ్యాయిని కె.కామాక్షి దుర్గ, ఇతర ఉపాధ్యాయులు..సిబ్బంది..!!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోనసీమ జిల్లా అంబాజీపేట మండలశిలోని వ్యాగ్రేస్వరవరం మండల ప్రజా పరిషత్ స్కూల్లో శుక్రవారం నూతన విద్యార్థులను చేర్పించే కార్యమాన్ని ప్రత్యేక శ్రద్ధతో చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. కామాక్షి దుర్గ సారధ్యంలో ఉపాధ్యాయులు..సిబ్బంది.. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని బాలబాలికలను కొత్తగా విద్యార్థులుగా బడిలో చేర్పించారు. విద్యార్థులకు ఎన్. టి.బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని కామాక్షి దుర్గ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, సకల సౌకర్యాలు చదువుకునే పిల్లలకు అందిస్తోందన్నారు. పుస్తకాలు, యూనిఫామ్లులతో పాటు మధ్యాహ్న భోజనం సౌకర్యాలు కల్పించిందని పేర్కొన్నారు. చక్కగా చదువు చెప్పే అర్హత కలిగిన గురువులు ప్రభుత్వ పాఠశాలల్లో వున్నారని, ఇలాంటి అద్భుతమైన సౌకర్యాలున్న ప్రభుత్వ విద్యాలయాలలో బడి ఈడు పిల్లలను విధిగా చేర్పించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అక్షరాస్యతను పెంపొందించే దిశగా గ్రామస్తులు, స్థానికులు అందరూ సహకరించాలని ప్రధానోపాధ్యాయుని కామాక్షి దుర్గ విజ్ఞప్తి చేసారు. కొత్త విద్యార్థులను చేర్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాలను మామిడి తోరణాలు, అరటి చెట్లు, పూలమాలలతో అందంగా ముస్తాబు చేశారు. కొత్త విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని కె.కామాక్షి దుర్గ, ఉపాధ్యాయులు డి.మూల స్వామి, పి.గోవింద రాజులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యతే 'శ్రీ సిమెంట్' ధ్యేయం

కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ భారతి దాద్బావాలా

ఘనంగా 'శ్రీ సిమెంట్' మీడియా ప్రతినిధుల సమావేశం

అమరవీరుల కుటుంబాలకు 'ప్రాజెక్ట్ నమన్' ద్వారా ఉచిత సిమెంట్ సంచుల పంపిణీ. దాచేపల్లి ప్లాంట్‌లో 60% స్థానికులకే ఉద్యోగ అవకాశాలు



నరసరావుపేట జూన్ 12 :కేవలం వ్యాపార దృక్పథంతోనే కాకుండా, సామాజిక స్పృహ, సమాజ శ్రేయస్సును తమ కంపెనీ ముఖ్య విధివిధానాలుగా భావిస్తూ పలు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నట్లు శ్రీ సిమెంట్ సంస్థ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ భారతి దాద్బావాలా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కంపెనీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశంలోనే మూడవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తి సంస్థ అయిన 'శ్రీ సిమెంట్' సాధించిన మైలురాళ్లను, భవిష్యత్తు ప్రణాళికలను ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. 1983లో స్థాపించబడిన శ్రీ సిమెంట్ సంస్థ దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో విస్తరించి ఉందన్నారు. వీటిలో 12 ఇంటిగ్రేటెడ్ సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 70 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తోందని, కొన్ని ప్రత్యేక కారణాల వల్ల కంపెనీ రెండో స్థానం నుండి మూడో స్థానానికి చేరినప్పటికీ, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ముందంజలో ఉన్నామని వివరించారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఏర్పాటు చేసిన శ్రీ సిమెంట్ ప్లాంట్ విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని భారతి దాద్బావాలా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 3 మిలియన్ టన్నులుగా ఉందన్నారు. స్థానిక నిరుద్యోగితను తగ్గించేందుకు ఈ ప్లాంట్‌లోని మొత్తం 179 మంది సిబ్బందిలో 60% ఉద్యోగ అవకాశాలను స్థానికులకే కల్పించి, వారికి ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల (మీఖీఎతీం) కుటుంబాలను ఆదుకునేందుకు సంస్థ 'ప్రాజెక్ట్ నమన్' అనే వినూత్న విధానాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టే అమరవీరుల కుటుంబాలకు అవసరమైన 720 సిమెంట్ సంచులను



ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. దాచేపల్లి ప్లాంట్ చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు శ్రీ సిమెంట్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కింద ఈ క్రింది కార్యక్రమాలను చేపడుతోందని కంపెనీ ప్రతినిధులు వివరించారు:స్వచ్ఛమైన తాగునీరు: గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన తాగునీటి కోసం పలు గ్రామాల్లో ఆర్.ఓ (=ా) ప్లాంట్ల ఏర్పాటు.విద్యా ప్రమాణాల పెంపు: ప్రభుత్వ పాఠశాలల్లో మరియు గ్రామాల్లో మెరుగైన కంప్యూటర్ క్లాసులు, అధునాతన ల్యాబొరేటరీలు (ల్యాబ్స్) ఏర్పాటు చేయడం.మహిళా సాధికారత: స్థానిక మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా, వారికి స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి (ాఎఱశ్రీశ్రీ ణవజవశ్రీశీజూఎవత్) శిక్షణ కార్యక్రమాలు.స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించడానికి శ్రీ సిమెంట్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రతినిధులు పునరుద్ఘాటించారు. ఈ మీడియా సమావేశంలో శ్రీ సిమెంట్ సంస్థ యూనిట్ హెడ్ అరుణ్ అగర్వాల్, కార్పొరేట్ ఎఫైర్స్ జనరల్ మేనేజర్ శ్రీధర్ రాజు, దాచేపల్లి ప్లాంట్ మేనేజర్ (యూనిట్ హెచ్ ఆర్) కె. శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీనారాయణతో పాటు కంపెనీ ప్రతినిధులు జయంత్, జయప్రకాష్ యాదవ్, ఠాగూర్ మరియు ఫ్యాక్టరీ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "వెన్నుపోటుకు రెండేళ్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన వైసీపీ ఇన్చార్జి వడ్డీ రఘురాం నాయుడు"



తాడేపల్లిగూడెం జూన్ 12 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు 900 బైక్ ర్యాలీ భారీ నిరసన నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు "వెన్నుపోటుకు రెండేళ్లు" భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మెయిన్ రోడ్ మీదుగా జయలక్ష్మి థియేటర్, పోలీస్ ఐ ల్యాండ్ మీదుగా జరిగింది. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సూపర్ 6, సూపర్ సక్సెస్ అంటూ ఈ కూటమి ప్రభుత్వం ఆర్భాటాలు చేయడం హాస్యాస్పదమన్నారు. హంగు ఆర్భాటాలతో ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేలా, ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే విధంగా వైఎస్సార్ సీపీ ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మీరు బాండ్ పేపర్లలో సంతకాలు చేసి మరీ ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు మా ఈ ఉద్యమం ఆగదని దుయ్యబట్టారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రతిపక్షంగా వైయస్ఆర్సీపీ పనిచేస్తోందని, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై దాడులు కేసులు, మహిళలకు భద్రత కరువైనది, దివ్యాంగుల సంక్షేమం లేకపోవడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన మరియు నిరుద్యోగ భృతి కల్పించకపోవడం, డీఎస్సీ నిర్వహణలో అస్తవ్యస్తం మరియు అనర్హులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కల్పించడం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోవడం, శాంతి భద్రత విషయంలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన అమలు చేయడం, పేదలకు ఇళ్ల స్థలాలను ఇంతవరకు మంజూరు చేయకపోవడం, ఇప్పటివరకు ఒక కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయకపోవడం వంటి అంశాలను ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు చిట్టూరి బాపన్న, పెంటపాడు మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, వెలనాటి సత్తిబాబు, తానేటి అజయ్, ద్వారంపూడి కిరణ్ కుమార్ రెడ్డి, లంక రాజశేఖర్, రెడ్డి సూరిబాబు, బర్ల జయ రాంబాబు, ఉండ్రాజవరపు రాజు, నల్లమిల్లి విజయ నంద రెడ్డి (అంజి), కొవ్వూరు భాస్కర్ రెడ్డి, కర్రి వరహాల రెడ్డి, కర్రి పృథ్వి కుమార్ రెడ్డి, మారంపూడి ఏసుదాసు, దేవరశెట్టి రాంబాబు, గోపిశెట్టి దొరబాబు, అలజంగి చిట్టిబాబు, వీర్ల వెంకటేష్ వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బడికి బాట.. పండుగలా స్వాగతం



పులిచెర్ల, జూన్ 12,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండల కేంద్రంలో పాఠశాలల పునఃప్రారంభ వేళ శుక్రవారం 'మనబడి--మన పండుగ' కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.ఉదయం ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు వెళ్లి, సంప్రదాయబద్ధంగా 'మా బడికి రండి' అంటూ ఆహ్వానించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి నేతృత్వంలో విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి, మామిడి తోరణాలు, పూలతోరణాలతో సుందరంగా అలంకరించారు. కొత్త విద్యా సంవత్సరాన్ని స్వాగతిస్తూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణి, ఎస్ఎంసి చైర్మన్ సాదిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– జిల్లా మలేరియా అధికారి ఎన్. మధుసూదన్ రావు




ఒంగోలు, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పి. రాజాబాబు ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భాగ్యనగర్ సాంఘిక సంక్షేమ మహిళా కళాశాల హాస్టల్ నందు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా హాస్టల్ నందు దోమ నివారణకు ఐదు శాతం ఏసీఎం క్రిమిసంహారిణి ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన రావు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అను పరాన్న జీవి ద్వారా ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వలన ప్రజలకు వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన కారణంగా పరిస్థితులు దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని తద్వారా కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా వంటి పలు వ్యాధులు సమాజంలో ఎక్కువగా వ్యాప్తిచెందే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. కావున దోమల వ్యాప్తిని అరికట్టే నిమిత్తం ముందు జాగ్రత్త చర్యగా 5శాతం ఏసీఎం క్రిమిసంహారిణి ఉపయోగించి ఇండోర్ రేసి డ్యూయల్ స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. దోమలను నివారించే నిమిత్తం ప్రజలు ఎప్పటికప్పుడు నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేసి వాటిపై మూతలు పెట్టడం, దోమతెరలు వాడటం, కూలర్లు టైర్లలో నీరు నిలవకుండా చేయడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్రైడే డ్రైడే మరియు ర్యాలీ కార్యక్రమాలలో సిబ్బందితోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. కార్యక్రమములోహాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు సిబ్బంది తోపాటు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు పాతూరి శ్రీనివాసులు ఇండ్ల సాగర్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూలు గ్రామ అభివృద్ధికి వెలుగు



పులిచెర్ల, జూన్ 12,(నేటి శుభోదయ) : గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులను బలోపేతం చేయడంలో పన్నుల వసూళ్లు కీలక పాత్ర పోషిస్తాయని రొంపిచర్ల డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో శుక్రవారం వాణిజ్య, పారిశ్రామిక సంస్థలపై పన్నుల అంచనాకు సంబంధించి ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, ప్రైవేటు విద్యాసంస్థలు, రైస్ మిల్లులు, గోదాములను పరిశీలించి పన్నుల పరిధిలోకి వచ్చే ఆస్తుల వివరాలను సేకరించారు. సరైన పన్ను విధానం అమలుతో పంచాయతీల ఆదాయం పెరిగి గ్రామాభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారులు రమణయ్య, శివకేశవతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 14న మహారాణా ప్రతాప్ జయంతి శోభా యాత్ర, బైక్ ర్యాలీ




ఒంగోలు, నేటి శుభోదయ ::: 14వ తేది ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా సంస్కార భారతి, బజరంగ్ దళ్, రాజస్థాని సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు స్థానిక ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం నందు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటీస్ షాపింగ్ మాల్ అధినేత నల్లమల్లి కోటి సూర్యనారాయణ మాట్లాడుతూ భారత దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మహా రాణా ప్రతాప్, భరతమాత దాస్య విముక్తి కొరకు చివరి ఊపిరి వరకు పోరాడిన మహా యోధుడు అని కొనియాడినారు. భారత్ లో అల్లకల్లోలం సృష్టించి భారత్ ను జయించాలని కుట్ర పన్నిన అక్బర్ పీచమణిచిన వీర యోధుడు మహారాణా ప్రతాప్ అన పేర్కొన్నారు.శోభాయాత్ర 14వ తేదీ ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు గుంటూరు రోడ్ నందు ఏ వన్ ఫంక్షన్ హాల్ ఎదురుగల రాందేవ్ బాబా మందిర్ నుండి మొదలయ్యి అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, శ్రీ వేణుగోపాల స్వామి మందిరం, ట్రంక్ రోడ్, గాంధీ రోడ్, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వీధి, నంది సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, లంబాడి డొంక మీదుగా ఏ కే వి కే కళాశాల వద్ద ఈ శోభ యాత్ర బైక్ ర్యాలీ ముగుస్తుందని

సంస్కార భారతి రాష్ట్ర సహ సంయోజక్ రంగమన్నార్ పేర్కొన్నారు. అనంతరం సా. 7:00 గంటల నుండి ఏ కె వి కె కళాశాల లో భజన్ జామింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఏ కె వి కె కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ పుల్లపు చెంచు రామయ్య పేర్కొన్నారు. ఈ అత్యద్భుతమైన కార్యక్రమం లో ఒంగోలు నగరంలో ఉన్న హిందుబంధువులు, నగర ప్రజలు, అందరు పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు సీతారామయ్య, బలరాం, పెరుమాళ్, బజరంగ్ దళ్ ప్రముఖులు, యోగ ఆచార్య ప్రసాద్, సంస్కార భారతి ఒంగోలు నగర కార్యదర్శి మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ .కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా పేద విద్యార్థులకు

### నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



నేటి శుభోదయ 12 జూన్ పల్నాడు జిల్లా ముటుకూరు:పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఉత్తమ సేవా అవార్డు గ్రహీత మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం దుర్గిలోని హరిజనవాడ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా జరిగాయి.ఆయన జన్మదిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుర్గి తహశీల్దార్ వరకుమార్ హాజరై మాట్లాడుతూ సమాజానికి పేద ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వ్యక్తి కుక్కమూడి ప్రసాద్ అని ఆయన జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ చేయటం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ప్రసాద్ ను అభినందిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎంఈఓ బెంజిమెన్ మాట్లాడుతూ ప్రసాద్ జన్మదిన వేడుకలు అందరికి గుర్తుండేలా ఆదర్శంగా నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వడం గొప్ప విషయమని,స్వీట్, పండ్లు ఇస్తే అవి గుర్తు ఉండవని, విద్యార్థులకు ఉపయోగపడేలా మంచి ఆలోచనతో నోట్బుక్స్ పెన్నులు పిల్లకు ఇవ్వడం మంచి శుభ పరిణామం అని,సమాజం కోసం ఆయన అందిస్తున్న సేవలను వివరిస్తూ కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,హెచ్ఎం వై ఏడుకొండలురావు,, ఏపీ హ్యూమన్ లైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఆర్గనేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, బిజెపి నాయకులు వెలిదండి శ్రీనివాసరావు, టీచర్ రమేష్ బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల వారి అభ్యున్నతి కోసం వారి హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల కోసం సామాజిక సమానత్వం కోసం పేద ప్రజలకు సేవలందించుటకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి ప్రసాద్ అని ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని మరెన్నో అవార్డులు తీసుకోవాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని వారు కోరారు..అనంతరం తహశీల్దార్ వర కుమార్, ఎంఈఓ బెంజిమెన్ స్కూల్ హెచ్ఎం టీచర్స్, స్కూల్ చైర్మన్ జేమ్స్ ప్రజాసంఘాల నాయకులు చేతుల మీదుగా 60 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.

## పుంగనూరులో వైసీపీ శక్తి ప్రదర్శన..

### - పులిచెర్ల నుంచి భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు



పులిచెర్ల, జూన్ 12,(నేటి శుభోదయ) :అన్నమయ్య జిల్లా పుంగనూరులో శుక్రవారం నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం వైసీపీ శ్రేణుల ఉత్సాహంతో సందడిగా సాగింది. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పులిచెర్ల మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు నాదమునిరెడ్డి తో సహా గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొని పార్టీ ఐక్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## మంత్రి గారు నావైపు జర చూడండి

### మంత్రి పొంగులేటి పాలేరు నియోజకవర్గంలో శంకుస్థాపన శిలాఫలకాలకు పరిమితమైన అభివృద్ధి



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండలం కేంద్రంలోని పరిధిలో అభివృద్ధి నోచుకోని పశువుల వైద్యశాలను చూస్తే ముచ్చట వేస్తోంది. మూగ జీవాలకు ప్రాణంగా ఉండాల్సిన ఆసుపత్రి మాత్రం అభివృద్ధి కి నోచుకోని పరిస్థితి నెలకొంది. నేలకొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ పశువుల వైద్యశాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి ప్రచారానికే పరిమితం కావడం బాధాకరం అని చెప్పక తప్పదు. 2025 సంవత్సరం, ఆగష్టు 14 న( ఎస్ డిఎఫ్) నిధులు అంచనా విలువ రూ 25.00 లక్షలను వెచ్చించి శంఖుస్థాపకులు చేసి ఇప్పటికే 8 నెలలు గడిచినా, ఇప్పటివరకు ప్రాంతీయ పశు సంవర్ధక వైద్యశాల నేలకొండపల్లి పిల్లర్స్ కూడా వెయ్యలేదు. దీనితో గ్రామ ప్రజలు, పశువుల కాపరులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. నేలకొండపల్లి గ్రామపంచాయతీ పక్కన పశు వైద్యశాల వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, నేలకొండపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, జూన్ 12 (నేటిశుభోదయ):-ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేసవి సెలవు లు ముగియనున్న నేపథ్యంలో 10 గంటల నుండి భక్తుల రాక విపరీతంగా పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రద్దీ ఎక్కువ గా ఉండటంతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 9.30 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల వరకు వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీనివల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం వేగంగా లభించింది.ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ సీనా నాయక్ క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల (సంచార నీటి డబ్బాల) ద్వారా చల్లని తాగునీటిని అందించారు. ఎండలో అలసిపోయిన తమకు లైన్లలోనే నీరు అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు ఆలయ పరిసరాల్లో ఉచిత ప్రసాదం, అన్నదానం పంపిణీ చేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి బారీ విరాళం అంజేత



విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-ఒంగోలుకు చెందిన దాత బబ్బూరి సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి రూ. 9,00,000/- (తొమ్మిది లక్షలు) విరాళాన్ని శుక్రవారం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) కు ,ఆలయ అర్చక స్వాముల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులతో వేదాశీర్వదాం చేయించి, అమ్మవారి చిత్రపటాన్ని. లడ్డుప్రసాదాలను అందజేశారు.

## ఇంజనీరింగు శాఖలు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలోగా పూర్తిచెయ్యాలి

**- ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖకు నిర్దేశించిన అంగన్వాడీ టాయిలెట్స్ నిర్మాణాలు వెంటనే పూర్తిచెయ్యాలి-**

**నులలో అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులుపై శాఖాపరమైన చర్యలు తప్పవు- ఇంజనీరింగు శాఖలు నిర్మాణ పనులు ప్రగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష**



ఏలూరు, నేటి శుభోదయ ::: జిల్లాలో ఇంజనీరింగు శాఖలు ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు, బిల్లులు అప్లోడ్ పనులు నిర్ణీత సమయం లోగా పూర్తిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం ఇంజనీరింగు శాఖలు ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు ప్రగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. శాఖలు వారీగా సమీక్షించి ప్రగతిలో వెనుకబడిన అధికారులుపై జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. ఐసిడిఎస్, నీటిపారుదల శాఖలు అధికారులు సరైన సమాచారంతో హాజరు కానందున ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షోకాజ్ నోటీసులు జారీ చెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇంజనీరింగు శాఖలు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలోగా పూర్తి చెయ్యాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాయని ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖకు నిర్దేశించిన అంగన్వాడీ టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పనులలో ప్రగతి చూపించని, బిల్లులు అప్లోడ్ లో నిర్లక్ష్యం వహించే అధికారులుపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఇంజనీరింగు పనులలో ప్రగతి చూపించని, బిల్లులు అప్లోడ్ లో నిర్లక్ష్యం వహించే అధికారులుపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు సంఖ్యకు తగిన విధంగా సురక్షిత త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్లు, టాయిలెట్లు ఉండాలని, వాటికి నీటిసరఫరా సౌకర్యం ఉండాలన్నారు. జిల్లాలో ప్రాథమిక, అంగన్వాడి, ఉన్నత పాఠశాలలో ఆర్వోప్లాంట్లు ఏలా పని చేస్తున్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలించి, మంచినీటి పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే భవనాలకు మౌలిక సదుపాయాలు పరిశీలించి రిపేర్లు ఉంటే పూర్తి చెయ్యాలని, శిథిలావస్థకు చేరిన భవనాలు ఉంటే ముందుగానే గుర్తించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. బాలికలు వసతి గృహాలు వద్ద భద్రత కొరకు దాతలను సంప్రదించి సీసీ కెమెరాలు ఏర్పాట్లు చెయ్యాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్ అండ్ బి శాఖ యస్ఇ కె. విజయరత్నం, నీటిపారుదల శాఖ యస్ఇ సి.హెచ్. దేవప్రకాష్, గృహనిర్మాణ పిడి జి. సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్ష అభియాన్ అధికారి పంకజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి పి.శారద, సాంఘిక సంక్షేమ శాఖ డిడి వై.విశ్వమోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, డిఇలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతున్నాం -ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-అజిత్ సింగ్నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం "ప్రజా దర్బార్ " కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ సత్వర పరిష్కారం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ప్రజల అర్జీలు కార్యాలయాలకే పరిమితమయ్యేవని, ప్రస్తుతం ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కారం చూపిస్తున్నామని, దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరిగిందన్నారు.వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల మంజూరుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు మంజూరు కానున్నాయని ఉమా వెల్లడించారు. అదేవిధంగా పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా గృహ నిర్మాణ పథకాల అమలుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఉమా తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్తో పాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని, ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా మారిందని పేర్కొన్నారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఉమా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, దాసరి ఉదయశ్రీ, ౹ాని గౌసియా, భాగ్యలక్ష్మి, పైడి శ్రీను, జలకం రాజా, తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం తొలి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-62వ డివిజన్ ౹ాదీా నగర్లోని పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ హైస్కూల్లో 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి నూతన విద్యా సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫారాలు, షూస్, సాక్స్, బెల్టులు, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి అన్ని సౌకర్యాలను ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా విధానాలు, మెరుగైన మౌలిక వసతులతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు సవాల్ విసురుతున్నారని ఉమా అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు దృష్టి సారించాలని, నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులో ఉన్నాయని ఉమా తెలిపారు.విద్యార్థుల చదువులకు ఎటువంటి ఆటంకం కలగకుండా విద్యా సంవత్సరం మొదటి రోజునే పాఠ్యపుస్తకాలను అందజేయడం ప్రభుత్వం విద్యపై చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.అనంతరం విద్యార్థులతో మమేకమై వారి విద్యా పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఉమా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, మాజీ కార్పొరేటర్ పైడి తులసి, పార్లమెంట్ కార్యదర్శి ౹ాని గౌసియా, డివిజన్ అధ్యక్షులు జలకం రాజా, ఇంచార్జ్ పైడి శ్రీను, మరియ బాబు, రవణమ్మ, రాజా, బెజ్జం జయపాల్, ౹ాని గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బారు సరైన వేదిక

### గద్దె క్రాంతికుమార్



విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బారు సరియైన వేదిక అని తెలుగుదేశం పార్టీ యువనేత గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ప్రజలంతా ప్రజా దర్బారును సద్వినియోగం చేసుకునేలాగా నాయకులు ప్రోత్సహించాలని కారారు. శుక్రవారం తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బారు నిర్వహించారు. గద్దె క్రాంతి కుమార్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజాదర్బారు జరిగింది. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ క్యాడర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలంతా ప్రజా దర్బారును సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మునిసిపాలిటీ, కరెంటు, పోలీసు సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని, కొన్ని పథకాలకు సంబంధించినవి ప్రభుత్వం ఆ సంక్షేమ పథకం ప్రకటించిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. డివిజన్ నాయకులు తమ పరిధిలోని వారందరికీ వివరించి ప్రజాదర్బారును వినియోగించుకోవాలని కోరారు.

## పేద క్రికెట్ క్రీడాకారిణికి గద్దె క్రాంతి కుమార్ రూ.10 వేల ఆర్థిక సహాయం




విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులు, క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం కృష్ణలంకకు చెందిన ప్రతిభావంతమైన మహిళా క్రికెటర్ బాలితమలిక బ్యాట్ కొనుగోలు, ఇతర క్రీడా అవసరాల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని క్రాంతి కుమార్ అశోక్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాలి తమలిక ఇప్పటికే అండర్-15 రాష్ట్ర స్థాయి మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటిందని, ప్రస్తుతం అండర్-19 జిల్లా జట్టుకు ఎంపికై మరింత ఉన్నత స్థాయికి చేరుకునే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన పేద క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాలి తమలిక మాట్లాడుతూ, తన క్రీడా ప్రస్థానానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన క్రాంతి కుమార్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తనకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందని, మరింత కష్టపడి ఉన్నత స్థాయిలో రాణించి అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, కొక్కెర తిరుపతయ్య, సింగంశెట్టి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఏలూరు కాలువలో తేలియాడే వ్యర్థాల తొలగింపు



విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఏలూరు కాలువలో పేరుకుపోయిన తేలియాడే వ్యర్థాలను శుక్రవారం ఉదయం సిబ్బంది సహకారంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ తొలగించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ నగరంలోని కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా బుడమేరు , రైవస్ , ఏలూరు, బందరు కాలువల్లో గుర్రపుడెక్కలు, తేలియాడే వ్యర్థాలు లాంగ్ ఆర్మ్ యంత్రాల సహాయంతో తొలగిస్తున్నామని చెప్పారు.అలాగే నగరవ్యాప్తంగా డీ-సిల్టింగ్ పనులను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన అవుట్ఫాల్ డ్రెయిన్లలో వర్షపు నీరు నిల్వ కాకుండా, ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా ప్రవహించేలా డీ-సిల్టింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి




విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం ప్రకాశ్నగర్, పాయకాపురం పరిసర ప్రాంతాలలో లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు.ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సుబ యూనిట్ ఆఫీసర్ రామచంద్రా రెడ్డి, యూ. పి . హెచ్ .సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాజా, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, జూన్ 12 (నేటి శుభోదయ):-ప్రత్యేక సారాంశ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పాల్గొనే అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఈఆర్వో, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియపై శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు మార్గనిర్దేశం చేసి, బి ఎల్ వోలు, బిఎల్ ఏలకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని వివిధ దశలు, ఇంటింటి సర్వే నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ విధానాలు, షెడ్యూల్ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నెల 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు కొనసాగనున్నాయని, ఈ నెల 15 నుంచి జూలై 14 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేపడతారని తెలిపారు. జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరగనుందని పేర్కొన్నారు. వాటి పరిశీలన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో చోటు పొందేలా చూడటంతో పాటు, మృతులు, అనర్హులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్లను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి ఇంటిని సందర్శించి ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల సహకారంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు కె. సంజయ్ రత్న కుమార్, కె. ప్రభుదాస్, పి సత్యకుమారి, రాంబాబు,, సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శేషం సురేష్, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు నిరసిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



బాపట్ల నేటి శుభోదయజూన్ 12 :ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ,ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, వార్డు నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# బాపట్ల రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జూన్ 12: సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కు బాపట్లలో పలు రైళ్లు హాల్ట్ సౌకర్యం కల్పించవలసిందిగా బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు గారి తరపున వారి ఆదేశానుసారం జిఎం కు వినతి పత్రం అందించిన బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి ఆంద్రేయ.. ఈ కార్యక్రమంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, బాపట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బ్రహ్మోండం బాల నారాయణ,రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చాప సోమయ్య, కర్పూరపు రామారావు, గొల్లపల శ్రీనివాసరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి, శీలం శ్రీనివాస కుమార్, శేషు కృష్ణ, తాతా చినబాబు, సురగాని శేఖర్, పరిసా రమేష్ గౌడ్, రాఘవేంద్ర, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా ఈగల్ సెల్ విద్యాసంస్థల పరిధిలో సిగరెట్, పొగాకు, పాన్ మసాలా అమ్మకాలు నేరం బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆకస్మిక తనిఖీలు



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జూన్ 12:ఐ.జి.పి. ఆకే రవి కృష్ణ, ఐపీఎస్, ఐ జి పి ఈగల్ , ఎం. మహేశ్వర్ రాజు ఐపీఎస్ ఈగల్ ఎస్పీ (ఓ పి ఎస్), కె.నాగేష్ బాబు ఈగల్ ఎస్పీ అడ్మిన్ , బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్, ఎస్పి బాపట్ల జిల్లా ,ఆదేశాలు మేరకు బాపట్ల జిల్లా, బాపట్ల టౌన్ పరిధిలోని , శిఖరం వారి వీధి లో గల నారాయణ స్కూల్ వద్ద ఉన్నా పాన్ షాపుల్లో, తనిఖీ చేయగా పొగాకు సంబంధించిన పదార్థాలు ఉన్నందున ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా బాపట్ల టౌన్ సిఐ రాంబాబు సిగరెట్ల అమ్మకం చేస్తున్న దుకాణాలపై ఫైన్ విధించడం అయినది. ఈ కార్యక్రమంలో సిఐ రాంబాబు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో విద్యాసంస్థలు పరిధిలో నిబంధనలో అతిక్రమించి దుకాణాల్లో సిగరెట్లు ,పొగాకు, పాన్ మసాలా సంబందిత ఉత్పత్తులు విక్రయించే వారికి జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు విద్యాలయాల చుట్టూ 100 మీటర్ల దూరంలో సిగరెట్లు అమ్మకాల దుకాణాలు యాజమాన్యాలను హెచ్చరించారు.



బహిరంగ ప్రదేశాల లో ధూమపానం చేసిన జరిమానా విధించడం జరుగుతుందన్నారు. విద్యాసంస్థలు పరిసరాల్లో సిగరెట్ల అమ్మకాలు దుకాణాలు యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవు వీటిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారాలు చేసుకోవాలని బాపట్ల పట్టణ సిఐ రాంబాబు దుకాణాల యాజమాన్యలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పోలీస్ ఈగల్ టీం బాపట్ల టౌన్ సీఐ రాంబాబు పాల్గొన్నారు.

# "ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి..

**– " సూపర్ సిక్స్ కాదు, సూపర్ హిట్ మోసాలు"**

**– "రైతు చెమటకు విలువ ఇవ్వని ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు" – అభిమానులు కార్యకర్తలు భారీ జన సమూహం మధ్య సాగిన నిరసన ర్యాలీలో డాక్టర్ సాకే శైలజనాథ్**



సింగనమల, నేటి శుభోదయ ::: చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు, చేసిన మోసాల ను ఎండగడుతూ సింగనమల నియోజకవర్గం లో సమన్వయకర్త, మాజీ మంత్రివర్యులు, డాక్టర్ సాకే శైలజనాథ్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు. సింగనమల కేంద్రంలో దర్గా సెంటర్ నుంచి రామస్వామి గుడి సమీపం వరకు నాయకులు, అభిమానులు, కార్యకర్తల నినాదాలు, నిరసనల మధ్య ర్యాలీ కొనసాగించారు.ర్యాలీ బస్టాండ్ సమీపానికి చేరుకోగానే సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిన ప్రజలను మోసం చేసినందుకు నిరసనగా ఒక్కొక్క హామీకి ఒక్కొక్క నల్లటి బెలూన్ పగలగొట్టి నిరసన తెలియజేశారు.అనంతరం డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల పాలనను చూసిన తర్వాత రాష్ట్ర ప్రజలు ఒక్క మాట చెబుతున్నారు. "ఇది అభివృద్ధి పాలన కాదు. చంద్రబాబు వెన్నుపోటు పాలన అని అంటున్నారు.ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పడం చంద్రబాబుకు కొత్త కాదు. కానీ ఈసారి ఆయన వెన్నుపోటు కేవలం రాజకీయ ప్రత్యర్థులకు కాదు. రైతులకు, మహిళలకు, యువతకు, వృద్ధులకు, పేదలకు, రాష్ట్ర ప్రజలందరికీ జరిగింది. రైతు బిడ్డనని చెప్పుకునే చంద్రబాబు, రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. రైతులకు కూటమి ప్రభుత్వంలోనే మంచి జరిగిందనీ గొప్పలు చెప్పుకుంటున్నారు. పంటకు గిట్టుబాటు ధర లేదు, సాగునీటి హామీలు నెరవేరలేదు, రైతు సంక్షేమంపై నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది.రైతే రాజు అనే చెప్పుకొనే స్థాయి నుంచి రైతు దిక్కుతోచని స్థితికి తీసుకొచ్చిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిది. నియోజకవర్గంలో నీళ్లు లేక చెట్లెండుతున్నాయి, అప్పుల బాధతో రైతులు తనువు చాలిస్తున్నారు, కానీ ఇంతవరకు ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవు. రైతు చెమటకు విలువ ఇవ్వని ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు.ఎన్నికల ముందు ఒక మేనిఫెస్టో అధికారంలోకి వచ్చిన తర్వాత మరో పాలన. ఇది ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు కాదా? హామీలు ఇచ్చేటప్పుడు చంద్రబాబు గారి గొంతు పెద్దగా వినిపించింది. కానీ వాటిని అమలు చేయమంటే ఇప్పుడు ఆ గొంతు మూగబోయింది.చంద్రబాబు రాజకీయ జీవితంలో వెన్నుపోటు ఒక చరిత్ర అయితే, ఈ రెండేళ్ల పాలనలో అది ప్రభుత్వ విధానంగా మారింది. ప్రజలు అభివృద్ధి కోసం ఓటు వేస్తే, ఈ ప్రభుత్వం ప్రచారం కోసం పనిచేస్తోంది. ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ కక్ష సాధింపుకే ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షంపై దాడులు చేయడంలోనే సమయం గడుపుతోంది.""గ్రామాల్లో తాగునీటి సమస్యలు, రైతులకు సాగునీటి ఇబ్బందులు, నిరుద్యోగ యువత ఆవేదన, పెరుగుతున్న ధరలు, ఇవే కూటమి పాలనకు నిదర్శనం. ఈ రెండేళ్లలో ప్రజలకు అర్థమైన ఒకే విషయం ఏమిటంటే కూటమి ప్రభుత్వం చెప్పిందేది గ్యారంటీ కాదు, మోసమే గ్యారంటీ." మీరిన్ని రాజకీయ విన్యాసాలు చేసిన లోకల్ బాడీ ఎలక్షన్స్ లో ఎగిరేది వైఎస్ఆర్సిపి జెండా అది కూడా సింగనమల గడ్డ నుంచే మొదలవుతుంది అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎవరు ఎన్ని బెదిరించిన, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీరు చేసే ప్రతి అఘాయిత్యానికి ఎదురుకోవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.నియోజకవర్గ అబ్జర్వర్ ఎల్ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది హామీల అమలు కాదు, హామీల మోసం. రైతుకు న్యాయం లేదు, యువతకు ఉద్యోగం లేదు, మహిళలకు భరోసా లేదు, పేదలకు సంక్షేమం లేదు. అందుకే ఈ రెండేళ్లను ప్రజలు అభివృద్ధి పాలనగా కాదు, వెన్నుపోటు పాలనగా ప్రజలు గుర్తుంచుకుంటారు.యువ నాయకులు సాకే రుత్విక్ మాట్లాడుతూ సరిగ్గా ఈ రాష్ట్ర ప్రజలు మోసపోయి రెండు సంవత్సరాల కాలం పూర్తయిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రైతు నీటి కోసం ఎదురు చూస్తున్నాడు, యువకుడు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు, మహిళ సంక్షేమం కోసం ఎదురు చూస్తోంది, కానీ ప్రభుత్వం మాత్రం ప్రచారంలో బిజీగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె నారాయణరెడ్డి, భోగాతి నారాయణరెడ్డి, వంశీ గోకుల రెడ్డి, బొమ్మన శ్రీరామ్ రెడ్డి, బండ్లపల్లి ప్రతాపరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పరంధామ రెడ్డి, ఎల్లారెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఖాదర్ వలీ, మహేశ్వర్ రెడ్డి, శివశంకర్. కల్లూరు సూర్యనారాయణ, జమాల్ వలి, శ్రీనివాస్ నాయక్, లలిత కళ్యాణి, పద్మావతి, నాగరత్నమ్మ, ఎన్ వి నారాయణ, భాస్కర్ రెడ్డి, బచ్చులన్న, మడుగుపల్లి సుధాకర్ రెడ్డి, కాటమయ్య, మంత్రి ఆంజనేయులు, శ్యాంసుందర్ రెడ్డి, పనింద్ర, శ్రీనివాసరెడ్డి, భయపరెడ్డి, ఓబిరెడ్డి, గుడ్డమరి ఈశ్వర్ రెడ్డి, ముకుందాపురం గంగాధర్, నూర్ మహమ్మద్, ఆదినారాయణ, కొండ్రెడ్డి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవికుమార్, నాగేశ్వరరావు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# బాపట్ల మునిసిపల్ కమిషనర్ ఎం.హాసిని శుక్రవారం పట్టణంలోని పలు వార్డులు మరియు జి.బి.సి రోడ్డు నందు పారిశుధ్యాన్ని పరిశీలించారు.



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జూన్ 12 :ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.కరుణ గారికి కమిషనర్ పలు సూచనలు జారీ చేస్తూ, పట్టణంలో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును పరిశీలించారు.పార్కు నందు పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, సందర్శకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కమిషనర్ పరిశీలించి, పార్కును మరింత అందంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి గారికి సూచించారు.పారిశుధ్యం ప్రజారోగ్యానికి ఎంతో ముఖ్యమని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని కమిషనర్ ఎం.హాసిని పేర్కొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో 2.04 లక్షల మంది ఓటర్లు

**– సర్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం**

**గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం**




గుడివాడ, జూన్ 12 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల వివరాలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ూ×= ప్రక్రియపై పూర్తి వివరాలు వెల్లడించారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2 లక్షల 4 వేల 963 మంది ఓటర్లు ఉన్నట్లు ఆర్డీవో తెలిపారు.

2002లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాతో ఇప్పటివరకు 1 లక్ష 59 వేల 120 మందిని మ్యాపింగ్ చేసినట్లు చెప్పారు. ఇంకా 45 వేల 843 మంది ఓటర్ల మ్యాపింగ్ మిగిలి ఉందని, వీరందరినీ కూడా 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తామన్నారు.ఎన్నికల సంఘం సూచనల మేరకు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు, ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని ఆర్డీవో పేర్కొన్నారు. మిగిలిన ఓటర్ల వివరాలను బీఎల్ఓలు డోర్ టు డోర్ వెరిఫై చేసి సేకరిస్తారని, వేరే ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు కూడా బీఎల్ఓలకు తమ వివరాలు అందించవచ్చని సూచించారు.

సోమవారం నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని ఆర్డీవో తెలిపారు. బీఎల్ఓలు అందరూ తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఇళ్లకు వెళ్లి రెండు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని చెప్పారు. కుటుంబంలోని అందరి వివరాలను ఫారంలో నమోదు చేసుకోవచ్చన్నారు. బీఎల్ఓలు మూడుసార్లు ఇళ్లకు వస్తారని, పూర్తి చేసిన ఫారాల్లో ఒకటి బీఎల్ఓ తీసుకుంటారని, రెండోది ఎక్నాలెడ్జ్మెంట్ కింద ఓటర్లు భద్రపరుచుకోవాలని సూచించారు.బీఎల్ఓలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లు కూడా ఇంటి సందర్శనలో పాల్గొంటారని, స్థానికంగా ఉన్న వారి వివరాలను బీఎల్ఓలకు తెలియజేయవచ్చని, ప్రతిరోజు 50 వరకు ఫారాలను బూత్ ఏజెంట్లు బీఎల్ఓలకు అందించవచ్చని ఆర్డీవో వివరించారు. మొదటి దశలో జూన్ 15 నుంచి జులై 14 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తామని, సేకరించిన ఫారాలను ఆన్లైన్ చేస్తామని చెప్పారు. జులై 15 నుంచి 20 వరకు రేషనలైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలను ఖరారు చేస్తామని, ప్రతి కేంద్రంలో 1200 ఓటర్లు మించకుండా చూస్తామని, అవసరమైతే పోలింగ్ కేంద్రాలను పెంచడం కూడా జరుగుతుందన్నారు.జులై 21న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రచురిస్తామని, అప్పుడు మిస్సయిన ఓటర్లు, కొత్తగా నమోదు చేసుకోవాలనుకున్న వారు, ఇతర రాష్ట్రాల నుంచి బదిలీపై వచ్చిన వారు జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు నేరుగా ఫారం 6, ఫారం 8 ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. నెలరోజుల పాటు దరఖాస్తులు స్వీకరించి 60 రోజుల్లో పరిశీలించి సెప్టెంబర్ 22న ఫైనల్ ఓటర్ లిస్ట్ ప్రచురిస్తామని ఆర్డీవో వెల్లడించారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న వాటిని డౌన్లోడ్ చేసి బీఎల్ఓలతో విచారణ చేయిస్తామని చెప్పారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు అందరూ ఎన్యుమరేషన్ ప్రాసెస్లో బీఎల్ఓలకు సహకరించాలని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రక్రియపై సందేహాలు, మరింత సమాచారం కోసం ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950 లేదా అధికారిక వెబ్సైట్ను సంప్రదించవచ్చని తెలిపారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు..గుడివాడలో హోరెత్తిన నిరసన గళం

**-ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ గుడివాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ-ఏలూరు రోడ్డు నుండి మార్కెట్ సెంటర్ వరకు సాగిన నిరసన ప్రదర్శన.. పాల్గొన్న కొడాలి నాని -2029 ఎన్నికల్లో ప్రజలు పరశురాముడి గొడ్డలిని జగన్ మోహన్ రెడ్డికి అందిస్తారు.. కొడాలి నాని-అవినీతిలో కూరుకుపోయిన టిడిపి నేతలు జగన్ చేతిలో ఉన్న గొడ్డలిని చూసి భయపడుతున్నారు.. కొడాలి నాని**



గుడివాడ, జూన్ 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారీ ర్యాలీ చేపట్టారు. ఏలూరు రోడ్డు నుండి మార్కెట్ సెంటర్ వరకు సాగిన ఈ నిరసన ప్రదర్శనలో మాజీ మంత్రి కొడాలి నానితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు దారుణంగా మోసం చేశారని నాని మండిపడ్డారు.18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ మాటను గాలికొదిలేశారని నిరుద్యోగులకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసి నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం చలగాటమాడుతుందని ఆరోపించారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 10,000 ఉద్యోగాలతో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసి 6000 కూడా కలిపి మొత్తం 16,000 ఉద్యోగాలిచ్చామని కూటమి ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలు చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.అర్హులైన నిరుద్యోగులకు సక్రమంగా ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్నా, కేవలం స్వార్థంతో, డబ్బు మీద మమకారంతో ఈ ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని కొడాలి నాని ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా లక్షల కోట్ల అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తోందని



విమర్శించారు.తమ పార్టీని 'గొడ్డలి పార్టీ' అంటూ కూటమి నేతలు చేస్తున్న విమర్శలను కొడాలి నాని తిప్పికొట్టారు. "శివుడు, దుర్గాదేవి, వినాయకుడు వంటి దేవుళ్ల చేతిలో గొడ్డలి ఉంటుంది. అది ధర్మ రక్షణకు ప్రతీకన్నారు.2029 ఎన్నికల్లో ప్రజలు పరశురాముడి గొడ్డలిని జగన్ మోహన్ రెడ్డికి అందిస్తారని, ఆ గొడ్డలితోనే జగన్ టిడిపికి రాజకీయ సమాధి కడతారన్నారు.నిజానికి టిడిపిదే పచ్చ గొడ్డలి పార్టీ అని వారి చరిత్ర అంతా వెన్నుపోటులే అని ఎద్దేవా చేశారు.అవినీతిలో కూరుకుపోయిన టిడిపి నేతలు, జగన్ చేతిలో ఉన్న గొడ్డలిని చూసి భయపడుతున్నారని నాని వ్యాఖ్యానించారు.సుదీర్ఘ విరామం తర్వాత కొడాలి నాని నేరుగా నిరసన ర్యాలీలో పాల్గొనడం చూసి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఏలూరు రోడ్డు నుండి మార్కెట్ సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీలో నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ఆపరేషన్ క్లీన్ స్వీప్" బస్ బస్టాండ్ టాయిలెట్స్ వద్ద ప్రత్యేక శుభ్రత"



తాడేపల్లిగూడెం జూన్ 12 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ) పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈరోజు తాడేపల్లిగూడెం బస్ స్టాండ్‌లోని ప్రయాణికుల టాయిలెట్ల వద్ద విస్తృత శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది.బస్ స్టాండ్‌కు వివిధ ప్రాంతాల నుండి రోజూ వేలాది మంది బస్టాండ్ కు పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చెపట్టమన్నారు. పురపాలక సంఘం సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కలిసి టాయిలెట్లను పూర్తిగా కడిగి, శుభ్రం చేశారు. బ్లాక్ అయిన డ్రైనేజీలను క్లియర్ చేసి, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకున్నారు.ప్రజా మరుగుదొడ్లను ఉపయోగించిన తర్వాత ఫ్లష్ చేయాలి, నీటిని వృథా చేయవద్దు, పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దు అని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. "స్వచ్ఛ సర్వేక్షణ 2026"లో అధిక మార్కులు సాధించడానికి ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి అని తెలిపారు.పట్టణంలోని అన్ని పబ్లిక్ టాయిలెట్లు, కమ్యూనిటీ టాయిలెట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించి, 24/7 పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పడాల శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,పురపాలక సంఘం సిబ్బంది,శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో ఈ రెండు సంవత్సరాలు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన పాలన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తిరుపతిలో నిర్వహించిన 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని, అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, ప్రజల విశ్వాసమే మా బలం, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి పనిచేస్తామని, నమ్మకానికి నిదర్శనం. అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా, ఇదే మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## చీరాల ప్రజల చిరకాలక కోరిక ఆర్. ఓ. బి వంతెన మంజూరు చేసిన సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మహిళా నాయకురాలు తెన్నేటి శిరీష



బాపట్ల నేటి శుభోదయజూన్ 12 :చీరాల ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తూ పట్టణంలోని ఫైర్ స్టేషన్ రైల్వే గేట్ వద్ద ఆర్ .ఓ. బి వంతెన మంజూరు చేయించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయకులకు పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ గారి సతీమణి సీనియర్ మహిళా నాయకురాలు తెన్నేటి శిరీష గారిని టీడీపీ నాయకులు కలిసి ఎంపీ గారి కృషికి ధన్యవాదాలు తెలిపారు.

## దేవస్థానం భూములకు.., మునగాల గ్రామస్తులకు అండగా 'బర్రె ఆనంద్ కుమార్'..!

**– దేవస్థాన భూములను కాపాడుతున్న గ్రామస్తులపై పోలీసుల బెదిరింపులు..**

**స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతున్న గ్రామస్తులు**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);దేవస్థానం భూముల కబ్జా జరిగిందని మునగాల గ్రామస్తులతో కలిసి కోరుకొండలో స్థానిక హరే రామ్ చెలకల్లో శుక్రవారం ఉదయం స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ బర్రె ఆనంద కుమార్ మీడియా సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా బర్రె ఆనందకుమార్ మాట్లాడుతూ.. మునగాల గ్రామంలో సర్వేనెంబర్ 57/1 లో 3.16 ఎకరాల దేవస్థానం కు చెందిన భూమిని, ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతూ ఆక్రమణలు చేసే ప్రయత్నం చేయడమే కాకుండా, ఈ భూమిలో ఉన్న టేకు, వేప వంటి సుమారు 300 చెట్లను నరికి అక్రమంగా కలప తరలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తుల స్వయంగా ఆపి కోరుకొండ పోలీస్ స్టేషన్ వారికి అప్పజెప్పరన్నారు. అయితే పోలీసు వారు తిరిగి గ్రామస్తుల్ని బెదిరించి అక్రమ కలప వాహనాలను గ్రామస్తులు ఎదురుగానే పంపించేశారన్నారు. అంతేకాకుండా ఈ భూమి విషయమై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఎజూ నెంబర్ 28107/ 2025 ఉన్నప్పటికీ ఆ విషయాన్ని కూడా సదరు అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపారన్నారు. ఇదే భూమిపై గతంలో అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్నప్పుడు గత తాసిల్దార్ కబ్జాదారులపై ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని, ఆ కేసు ప్రస్తుతం విచారణలో ఉందని ఆనంద్ కుమార్ అన్నారు. మరోపక్క ఫేక్ డాక్యుమెంట్లను పెట్టి సదరు ఆక్రమణదారులు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారితో క్రాప్ కల్టివేషన్ సర్టిఫికెట్ తెచ్చుకుని, దాన్ని ఆధారంగా చేసి కోర్టులను సైతం తప్పుదో పట్టించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారని అయితే ఉన్నతాధికారులకు, గ్రామస్తులు ఫిర్యాదు చేయగా క్రాప్ కల్టివేషన్ సర్టిఫికెట్ను రద్దు చేస్తున్నట్లు సదరు అధికారులే సర్టిపై చేసి ఇచ్చారని తెలిపారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఎండోమెంట్ అధికారులు తూతూ మంత్రపు చర్యలతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న చందంగా వ్యవహరించడం ఆశ్చర్యానికి అనుమానాలకు తావిస్తోందన్నారు. కేవలం భూ కబ్జాదారుల అక్రమాలకు పాల్పడటమే కాకుండా అడ్డుపడుతున్న గ్రామస్తులపై కోర్టులో తప్పుడు కేసులు పెడుతూ ప్రభుత్వ అధికారుల ద్వారా తీవ్రంగా వేధిస్తున్న అన్ని విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేసే ఉన్నత స్థాయి అధికారులకు సంబంధించిన వ్యక్తులపై సదరు అధికారులు పైన ఫిర్యాదులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లిక్ పోరాడుతుందని ఉన్నతాధికారులు న్యాయం చేయకపోతే నాయి స్థానాల ద్వారా అయినా గ్రామస్తులకు న్యాయం జరిగేలా చేసే బాధ్యతను నిబద్ధత తీసుకుంటామని, తొందర్లో అవినీతి అధికారులు పైన భూ కబ్జారాయుళ్లపైన చర్యలు ఉంటాయని బర్రె ఆనందకుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల గ్రామస్తులు నాగులపల్లి బుల్లోడు తాత, నాగులపల్లి విష్ణుమూర్తి, వంగూరు వెంకట సత్యనారాయణ, నాగులపల్లి వెంకటరత్నం, నాగులపల్లి వెంకట్రావు, మాదా బోయిన వెంకటరమణ, స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లిక్ నాయకులు కొత్తపల్లి మహేష్, కాకి హనుమంతు, శాంతి స్వరూప్, పండా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## "కలెక్టర్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ ఏసుబాబుకు రెడ్ క్రాస్ అవార్డు అందజేత"



తాడేపల్లిగూడెం జూన్ 12 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వెస్ట్ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘానికి రెడ్ క్రాస్ అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఈ అవార్డును అందుకున్నారు. రక్తదానంపై అవగాహన కల్పించడంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘం చేసిన ఉత్తమ సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రక్తదానం మహాదానం తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కమిషనర్ ఎం. యేసుబాబు నాయకత్వంలో రక్తదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు .ఇలాంటి సేవా కార్యక్రమాలు అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంఅని ప్రశంసించారు.మున్సిపల్ కమిషనర్ యేసుబాబు మాట్లాడుతూ ఈ అవార్డు పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రక్తదాతలందరి సమష్టి కృషికి దక్కిన గౌరవం అన్నారు.రక్తం కొరత లేని జిల్లాగా వెస్ట్ గోదావరిని తీర్చిద్దేందుకు మావంతు మరింత కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, వైద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10 కే.జిల గంజాయిని స్వాధీనం చేసుకున్న నగర డాగ్ స్క్వాడ్ బృందాలు



( నేటి శుభోదయ జూన్ : 13 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాలతో ఆర్.ఐ (సెక్యూరిటీ వింగ్ ) అధ్వర్యంలో ఈ రోజు మర్రిపాలెం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 10 కే.జిల గంజాయిని స్వాధీనం చేసుకున్న నగర పోలీసులు. నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాలతో నగరంలో గంజాయి మరియు ఇతర నార్కోటిక్ డ్రగ్ కట్టడిలో భాగముగా ఆర్.టీ.సీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, బీచ్ రోడ్ తదితర ప్రాంతాలలో నగర డాగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. తనిఖీలలో భాగముగా డాగ్ స్క్వాడ్ తో నిర్వహించిన తనిఖీలలో గోపాలపట్నం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో 10 కే.జిల గంజాయి గల రెండు బ్యాగులు (05 ప్యాకెట్లు ఉన్న) నార్కోటిక్ డాగ్ షైనీ సహాయంతో గుర్తించగా,ముగ్గురు నిందితులునీ తదుపరి చర్యలకై గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పోలీసులకు అప్పగించడం జరిగినది. సదరు తనిఖీలు చేపట్టి గంజాయిని గుర్తించిన నార్కోటిక్ డాగ్ నూ, డాగ్ హాండ్లర్ నూ, తనిఖీలు నిర్వహించిన నగర పోలీసు సిబ్బందిని సిపి వారు అభినందించడం జరిగినది.

## జులై 3న హాలో రైతన్న, ఛలో ఏలూరు

**– రైతు సంఘం రాష్ట్ర మహాసభ క్లాత్ బ్యానర్స్ ఆవిష్కరణ**




ఏలూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల సందర్భంగా జులై 3న హాలో రైతన్న ఛలో ఏలూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ప్రచారం కోసం రూపొందించిన క్లాత్ బ్యానర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ జులై 3,4,5 తేదీలలో ఏలూరులో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. జులై 3న జరుగుతున్న రైతు,ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ కార్యక్రమాలకు రైతాంగం పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్ని పంటల రైతాంగ సమస్యలపై కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా రైతాంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి తగు తీర్మానాలు చేయడం జరుగుతుందని చెప్పారు. నేడు రైతుల వ్యవసాయం సంక్షోభంలో ఉందని, ఈ సంక్షోభం నుండి రైతు గట్టెక్కేలా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ నిర్ణయం జరుగుతుందన్నారు. రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతు సంఘం చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, సిఐటియు నాయకులు పి.రవికుమార్, ఎం. ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒమన్ దాడిలో మృతి చెందిన పట్నాల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**– బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు**



( నేటి శుభోదయ జూన్ :13 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని శ్రీహరిపురం, శ్రీనివాసనగర్‌కు చెందిన విశాఖవాసి,మెరైన్ చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ ఇటీవల ఒమన్ దేశంలో జరిగిన దాడి ఘటనలో మృతి చెందడం పట్ల భారతీయ జనతా పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ క్రమంలో మృతుడి కుటుంబ సభ్యులను బిజెపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు స్వయంగా వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎం.ఎం.ఎన్. పరశురామరాజు మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి,ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఎం.ఎం.ఎన్. పరశురామరాజు సురేష్ పార్థివ దేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ముమ్మరంగా కృషి చేస్తోందని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అన్ని విధాలా అండగా నిలబడుతుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాస రావు,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విజయబాబు,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్, కరకవలస సంతోష్ కుమార్ తదితరులు పరామర్శించారు.

## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుమల, నేటి శుభోదయ ::: ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ ఆహ్వానించగా, అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకులు మండపం వద్ద ఆమెకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఈవో, అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపమాక శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడి

**ఏడుగురు అరెస్ట్, రూ.36,100 నగదు స్వాధీనం**



( నేటి శుభోదయ జూన్ : 13 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పోతిరెడ్డి శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు, నక్కపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు మరియు వారి సిబ్బంది నిన్న రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు.

కేసు వివరాలు:నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామం శివార్లలో కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో, నిన్న రాత్రి (గురువారం) సుమారు 11:00 గంటల సమయంలో పోలీసులు ఆ ప్రాంతంపై మెరుపు దాడి చేశారు.ఈ దాడిలో డబ్బులు పందాలుగా పెట్టి జూదం ఆడుతున్న ఏడుగురు (07) వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు:నగదు: 36,100/- మొబైల్ ఫోన్లు: 6 మోటార్ సైకిళ్లు: 6 అరెస్టయిన నిందితులపై నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 129/2026, బ/o 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సన్నీబాబు తెలిపారు. జిల్లాలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## ఫీజులు కోసం ఫ్యూస్లు కట్ అవుతూవున్నాయ్..!

**జిల్లా విద్యా అధికారులు తగిన చర్యలు తీసుకోండి..**






( నేటి శుభోదయ జూన్ : 13 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం నగర లో గాజువాక ప్రాంతం మరియు పారిశ్రామిక ప్రాంతంలో ప్రైవేట్ విద్య సంస్థలు, ఇంటర్ కాలేజీలుఅధిక ఫీజులు వసూలు చేస్తూ వున్నారు.. ర్యాంకులు కాదు... విద్యార్థుల భవిష్యతే ఎక్కడ ఐఐటీ విద్య అనీ ఫౌండేషన్ కోర్సెస్ అధిక ఫీజులు వసులు చేస్తున్నారు వీరు పై చర్యలు తీసుకోవాల్సింది, విద్యార్థులు తల్లి, తండ్రులు కోరుకుంటూనరు..

- లాభాల బాటలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ..! -విద్య పేరుతో దోపిడీ..!ర్యాంకుల మాయలోతల్లిదండ్రుల జేబులకు చిల్లు!- కొత్త కోర్సులు పేరుతో భారీ ఫీజులు వసూళ్లు!సామాన్యుడికి అందని ద్రాక్షలా మారిన చదువు! "విద్య అనేది ఒకప్పుడు జ్ఞానాన్ని పంచే సాధనం. నేడు అది కోట్ల రూపాయల వ్యాపారంగా మారుతోందా" అనే ప్రశ్న ప్రతి మధ్యతరగతి, పేద కుటుంబం ముందుంది. పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఆశతో తల్లిదండ్రులు తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని విద్య కోసం వెచ్చిస్తున్నారు. కానీ వారు ఖర్చు చేస్తున్న లక్షల రూపాయలకు తగిన ఫలితం వస్తుందా? అనే సందేహం రోజురోజుకీ పెరుగుతోంది! ఇటీవల వెలువడిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించిన సందర్భాలు కనిపిస్తున్నాయి. మరోవైపు భారీ ఫీజులు వసూలుచేసే కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం ప్రకటనలతోనే ఎక్కువగా కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.విద్యా సేవా వ్యాపారమా ఒకప్పుడు పాఠశాలలు, కళాశాలలు విద్యను అందించే చోట్ల విద్యా సంస్థలు కార్పొరేట్ కంపెనీల మాదిరిగా కేంద్రాలుగా ఉండేవి. ఇప్పుడు అనేక మారిపోయాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "100% ఫలితాలు", "స్టేట్ ర్యాంకులు", "ఆల్ ఇండియా టాపర్స్", "ఇంటిగ్రేటెడ్ కోచింగ్", "గ్లోబల్ ఎడ్యుకేషన్" వంటి ఆకర్షణీయ నినాదాలతో విద్యార్థులను ఆకట్టుకునే ప్రయత్నం జరుగుతోంది. అయితే ప్రకటనల్లో కనిపించే విజయం వెనుక వేలాది మంది సాధారణ విద్యార్థుల పరిస్థితి ఏమిటన్నది పెద్ద ప్రశ్నగా మారింది.ర్యాంకుల కోసం పరుగులు.. జీవితనైపుణ్యాలకు దూరం!నేటి విద్యా వ్యవస్థలో మార్కులు, ర్యాంకులు, పోటీ పరీక్షలకే ప్రాధాన్యం పెరుగుతోంది. దీంతో విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సామాజిక అవగాహన వంటి అంశాలు వెనుకబడుతున్నాయని నిపుణులుచెబుతున్నారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా ఉపయోగపడాలి. కానీ అనేక విద్యాసంస్థలు విద్యార్థులను పరీక్షల యంత్రాలుగా తయారు చేస్తున్నాయనే విమర్శలున్నాయి.భవిష్యత్తు ఏ"ఐ"...దిశగా వెళ్తుందిగతంలో ఇంజనీరింగ్కు విపరీతమైన డిమాండ్ ఉండేది. తరువాత ఎంబీఏ కోర్సులు ప్రాచుర్యం పొందాయి. ఇప్పుడు లా, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలు యువతను ఆకర్షిస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ కాలంలో ఏ(ఐ) రంగానికి భవిష్యత్తులో ఎక్కువ అవకాశాలు ఉంటాయో ఖచ్చితంగా చెప్పడం కష్టమవుతోంది. అయినప్పటికీ కొన్ని విద్యాసంస్థలు "ఇదే భవిష్యత్తు", "ఈ కోర్సే ఉ ద్యోగాలకు గ్యారంటీ" అంటూ ప్రచారం చేయడం వల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు.ఏఐ యుగంలో విద్యకుకొత్త సవాళ్లుకృత్రిమ మేధస్సు (ఏఐ)ప్రపంచాన్ని వేగంగా మార్చుతోంది. అనేక ఉద్యోగాల స్వరూపం మారుతోంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలు బోధించడం సరిపోదు. సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, సృజనాత్మక ఆలోచన, సాంకేతిక అవగాహన వంటి అంశాలను పెంపొందించాల్సిన అవసరం ఉంది. అయితే కొన్ని సంస్థలు. కొత్త పేర్లతో కోర్సులు ప్రవేశపెట్టి భారీ ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, వాటి నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అందని విద్య..అప్పుల భారంలో కుటుంబాలెన్నో!ఒక విద్యార్థి చదువు కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఫీజులు, హాస్టల్ ఖర్చులు, ప్రత్యేక కోచింగ్ పేరుతో కుటుంబాలు అప్పుల పాలవుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. విద్య హక్కు కావాలి గానీ, విలాస వస్తువుగా మారకూడదని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పెద్ద భవనాలు, రంగురంగుల ప్రకటనలు, భారీ ఫలితాల హామీల కంటే విద్యా నాణ్యత, ఉ పాధ్యాయుల ప్రతిభ, విద్యార్థుల అభివృద్ధి ముఖ్యమని గుర్తించాలి. తల్లిదండ్రులు కూడా కేవలం ప్రచారాన్ని చూసి నిర్ణయాలు తీసుకోకుండా, ఆ సంస్థ బోధన విధానం, గత ఫలితాలు, విద్యార్థుల అభిప్రాయాలు వంటి అంశాలనుపరిశీలించాలి.విద్య అనేది వ్యాపారం కాదు. ...

## దుర్గ గిరికి సందర్శకుల తాకిడి

**– అమ్మవారి సేవలో బీజేపీ ఏపీ మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు**



( నేటి శుభోదయ జూన్ : 13 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గాజువాక:- జీవీఎంసీ 71 వ వార్డు దుర్గా నగర్ దుర్గగిరిపై కొలువై ఉన్న దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.ఈ కొండపై సుమారు 36 అడుగుల నిలువెత్తు దుర్గాదేవి అమ్మవారు విగ్రహం ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు.చైర్మన్ ఆకుల అప్పలసూరి పర్యవేక్షణలో ఆలయ కమిటీ దుర్గగిరిని మరో కైలాసగిరి మాదిరిగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఇక్కడ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా దుర్గగిరిని సందర్శించే అనేకమంది ప్రముఖులను ఆలయ కమిటీ గౌరవంగా సత్కరిస్తుంది.ఈ క్రమంలో ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర బిజెపి మీడియా ప్యానలిస్ట్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు,తెదేపా నాయకులు కాతా బాలకృష్ణతో పాటు సిరిసిపల్లి అప్పారావు,గొంతిన దేవుడు,గూటూరు శంకరరావు తదితరులను చైర్మన్ ఆకుల అప్పలసూరి ఘనంగా సత్కరించారు.దుర్గగిరి అభివృద్ధికి ఇతోదికంగా అనేకమంది సాయం అందిస్తున్న తరుణంలో దాతలను సత్కరించటం గౌరవాన్నిస్తుందని అన్నారు.గాజువాక ప్రాంత ఖ్యాతి ప్రపంచానికి తెలియజెప్పేలా ఈ దుర్గగిరి రూపుదిద్దుకుశీటుశీదని చెప్పారు.2027 ఆగస్టు నాటికి దీనిని అందుబాటులోకి తేవాలన్నదే తన సంకల్పమని అప్పలసూరి తెలిపారు.కె ఎన్ ఆర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను అభినందించారు.



## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా పదవీ ప్రమాణం చేసిన డాక్టర్ పులిపాటి ప్రసాద్




హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ చంపాపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త సామాజిక సేవకులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ని రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘాలలో పులిపాటి ప్రసాద్ చురుకుగా పాల్గొంటూ ఆర్యవైశ్యులకే కాక సమాజంలోని ఇతర వర్గాలకు కూడా ఎంతో సేవ చేస్తున్నారని అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఈ రెండు సంవత్సరాలు కూడా తన సేవలను కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ను ఉంచారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారి ఆలోచనలకు అనుగుణంగా ఈ రెండు సంవత్సరాలు ఎన్నో సేవా కార్యక్రమాలను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉన్నతికి పాటుపడతానని అన్నారు. పులిపాటి ప్రసాద్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రావు , కార్యవర్గం ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ తోపాటు కార్యవర్గం అభినందనలు తెలియజేశారు.

## మీనాక్షి నటరాజన్ పిటిషన్ ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : రాజ్యసభ నామినేషన్ పత్రాల తిరస్కరణను సవాలు చేస్తూ కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం.. కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియలో న్యాయపరమైన జోక్యం నిషిద్ధమని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎస్ చందూర్కర్ లతో కూడిన ధర్మాసనం శుక్రవారం పేర్కొంది. "ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి ఈ కోర్టు లేదా హైకోర్టు రిట్ అధికార పరిధిని వినియోగించుకునే ప్రయత్నం జరిగిన ప్రతిసారి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 329లో పొందుపరిచిన నిబంధనలను దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆ ప్రయత్నాలను తిరస్కరించింది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇటువంటి అంశాల్లో ఎన్నికల పిటిషన్ దాఖలు చేయడమే సరైన పరిష్కార మార్గమని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. నామినేషన్ పత్రాల తిరస్కరణలో స్పష్టమైన, సుస్పష్టమైన లోపాలకు మినహాయింపు ఇవ్వడమంటే.. ఆర్టికల్ 329లో ఉనికిలో లేని ఒక సూత్రాన్ని జోడించడమేనని పేర్కొంది. అయితే తాము చేసిన పరిశీలనలు, సంబంధిత హైకోర్టులో దాఖలు చేయనున్న ఏ ఎన్నికల పిటిషన్ పైనా ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపవని స్పష్టం చేసింది.

## షూటింగ్ కోచ్ జస్పాల్ రాణా మృతి : రాష్ట్రపతి ముర్ము సంతాపం



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత, ద్రోణాచార్య అవార్డు గ్రహీత అయిన కోచ్ జస్పాల్ రాణా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ దక్షిణ ఢిల్లీ సాకెత్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈయన మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం తెలిపారు. కాగా, 'జస్పాల్ రాణా మృతి విషాదకరం. ఆయన ఒక ప్రఖ్యాత షూటర్. ఆయన అద్భుతమైన ప్రదర్శనలు దేశానికి కీర్తిని తెచ్చిపెట్టాయి. ప్రపపంచ షూటింగ్ పోటీలలో అనేక పతకాలు గెలుచుకున్న ఆయన, భారత క్రీడా రంగంలో దిగ్గజంగా నిలిచారు. ఒక క్రీడాకారుడిగా, మార్గదర్శకుడిగా, యువ ప్రతిభను తీర్చిదిద్దడంలో ఆయన చిరస్మరణీయమైన కృషి చేశారు. ఆయన అంకితభావం, క్రమశిక్షణ, క్రీడారంగం పట్ల తనకున్న నిబద్ధత రాబోయే తరతరాల క్రీడాకారులకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. ఈ కష్ట సమయంలో అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు, క్రీడా సమాజానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని ముర్ము సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. గురువారం నాడు మ్యూనిచ్‌లోని ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ నుంచి తిరిగి వస్తుండగా రానా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఢిల్లీలో ఆయనకి వైద్య చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. శుక్రవారం ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించి మృతి చెందారు.

## దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కు 30 ఏళ్ల జైలు శిక్ష



సియోల్ : దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్-యోల్ కు సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు 30 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2024లో మార్షల్ లా ( సైనిక పాలన ) ప్రకటన పేరుతో ఉత్తర కొరియాపై డ్రోన్లను ప్రయోగించేందుకు యూన్ సుక్-యోల్ కుట్ర పన్నారని కోర్టు వ్యాఖ్యానించింది. దక్షిణ కొరియాపై సాయుధ లేదా సైనిక చర్యలు చేపట్టేలా ఉత్తర కొరియాను రెచ్చగొట్టడమే యూన్ ఉద్దేశ్యమని జడ్జీలు పేర్కొన్నారు. 2024లో మార్షల్ ప్రకటనకు రెండు నెలల ముందు ఉత్తర కొరియాపై డ్రోన్ దాడికి పాల్పడ్డారు. ప్రచార కరపత్రాలను కూడా జారవిడిచినట్లు ఉత్తర కొరియా ఆరోపించింది. ఇరు దేశాల మధ్య సైనిక ఉద్రిక్తతలు పెంచి, జాతీయ సంక్షోభాన్ని సృష్టించాలని యూన్ కుట్ర పన్నారని, దీంతో తన మార్షల్ లా ప్రకటనను సమర్థించుకునేందుకు యత్నించారని పేర్కొన్నారు. డ్రోన్ దాడి ఘటనకు సంబంధించి యూన్ కు 30 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ప్రతినిధి శుక్రవారం తెలిపారు. అయితే దేశ ప్రయోజనాల కోసమే మార్షల్ లా విధించారని యూన్ తరపు న్యాయవాదులు వాదించారు. 2024లో ఉత్తర కొరియా చెత్తతో నిండిన బెలూన్ లను ప్రయోగించిందని, అందుకు ప్రతిగా ఈ డ్రోన్ ఆపరేషన్ చేపట్టినట్లు వాదించారు. ఈ వాదనను కోర్టు తిరస్కరించింది. డ్రోన్ ఆపరేషన్ దక్షిణ కొరియా సైనిక సామర్థ్యాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించుకోవడాన్ని సూచిస్తుందని జడ్జీలు పేర్కొన్నారు. సాయుధ దళాల సర్వోన్నత అధికారం, మార్షల్ లా ప్రకటించే అధికారాలను అధ్యక్షుడు దేశ మనుగడ, భద్రత కోసం వినియోగించాలని స్పష్టం చేశారు. అయితే తన సొంత రాజకీయ ప్రయోజనాల కోసం అటువంటి అధికారాలను యూన్ ఏకపక్షంగా వినియోగిస్తూ ఉత్తర కొరియాపై డ్రోన్ ఆపరేషన్ కు అనుమతినిచ్చారని తెలిపారు. మార్షల్ లా ప్రకటించి తిరుగుబాటుకు యత్నించిన యూన్ కు జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. ఈ శిక్షపై ఆయన అప్పీల్ చేయడంతో ప్రస్తుతం నిర్బంధంలో ఉన్నారు.

## 'రెండేళ్లలోనే బాబు పాలనపై జనం విసిగిపోయారు'



తాడేపల్లి: సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా చంద్రబాబు పాలనలో దోపిడీ, హింస కొనసాగుతోంది. చంద్రబాబుకు రాజకీయంగా ఇదే లాస్ట్ టర్మ్. చంద్రబాబు పాలన అవినీతిలో కొత్త రికార్డులు సృష్టిస్తోందన్నారు. "సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని దగా చేశారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన రోజు నుంచే మోసాలు మొదలయ్యాయి. ఎన్టీఆర్‌ను గద్దెదించి చంద్రబాబు సీఎం పీఠమెక్కారు. వైఎస్సార్ ఆదర్శవంతమైన పాలన అందించారు. వైఎస్ జగన్ ఆచరణలో మంచి పాలన తీసుకొచ్చారు. చంద్రబాబు పాలనలో మార్పు వస్తుందని ఆశించాం.. కానీ అది జరగలేదు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారు. చంద్రబాబు జీవితమంతా ప్రజలను వంచించడమే. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలంతా విసిగిపోయి.. వైఎస్ జగన్ వైపు చూస్తున్నారు. ప్రజల గొంతుక వినిపించేలా ఇవాళ నిరసనలు బ్రహ్మాండంగా జరిగాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా రోడ్డు మీదకు వస్తున్నారు. కూటమి సర్కార్ నిరసనలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. పోలీసులతో నిరసనలను అణచివేయాలని చూశారు. పోలీసుల ఆంక్షలను దాటుకుని ప్రజలు నిరసనలను విజయవంతం చేశారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# పాక్ జిమ్మిక్కు.. పీవోకే రిమోట్ అక్కడే!




పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) గురించి.. చాలామందికి ఓ సందేహం రావొచ్చు. పాకిస్థాన్ నియంత్రణలో ఉన్న ప్రాంతమే అయితే అక్కడ ప్రత్యేకంగా ప్రధాని, రాష్ట్రపతి, శాసనసభ, రాజ్యాంగం, జెండా ఎందుకు ఉన్నాయి? పీవోకే నిజంగానే స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రాంతమా? కాదా?.. ఇటీవల పీవోకేలో చెలరేగిన ఆందోళనలు, పాకిస్థాన్ ప్రభుత్వ అణచివేత చర్యల నేపథ్యంలో ఈ ప్రశ్నలు మరోసారి తెరపైకి వచ్చాయి. పాకిస్థాన్ అధికారికంగా పీవోకేను "ఆజాద్ జమ్మూ అండ్ కశ్మీర్"గా పిలుస్తుంది. పేరు వింటే అది స్వతంత్రమో.. స్వయం ప్రతిపత్తితో నడిచే ప్రాంతంలా అనిపిస్తుంది. అక్కడ ప్రత్యేక శాసనసభ ఉంది. రాష్ట్రపతి, ప్రధాని, న్యాయవ్యవస్థ, మంత్రివర్గం, జెండా, తాత్కాలిక రాజ్యాంగం కూడా ఉన్నాయి. పైకి చూస్తే ఒక ప్రత్యేక రాజకీయ వ్యవస్థ ఉన్న ప్రాంతంలా కనిపిస్తుంది. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ వ్యవస్థ వెనుక ఉన్న కథ 1947 విభజన కాలానికి వెళ్తుంది. జమ్మూ కశ్మీర్ సంస్థానం భారత్‌లో విలీనం కావడంతో మొదటి భారత్-పాకిస్థాన్ యుద్ధం జరిగింది. యుద్ధం ముగిసే సమయానికి కశ్మీర్‌లోని కొంత భూభాగం పాకిస్థాన్ ఆక్రమణలో మిగిలిపోయింది. అయితే ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌లో అధికారిక ప్రావిన్స్‌గా కలుపుకోలేదు. అలా చేస్తే మొత్తం జమ్మూ కశ్మీర్‌పై తమ హక్కు బలహీనపడుతుందని ఇస్లామాబాద్ భావించింది. అందుకే ఒకవైపు కశ్మీర్ వివాదం కొనసాగుతుందనే వాదనను నిలబెట్టుకుంటూనే, మరోవైపు ఆ ప్రాంతాన్ని స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రాంతంలా ప్రపంచానికి చూపించే వ్యూహాన్ని అమలు చేసింది. దీంట్లో భాగంగానే 1949 కరాచీ ఒప్పందం ద్వారా రక్షణ, విదేశాంగం, సమాచార వ్యవస్థ వంటి కీలక అధికారాలను పాకిస్థాన్ తన చేతుల్లోకి తీసుకుంది. అనంతరం 1974లో తాత్కాలిక రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చి రాష్ట్రపతి, ప్రధాని, శాసనసభ, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను ఏర్పాటు చేసింది. దీంతో పీవోకేకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేసింది. ఆ రాజ్యాంగం ప్రకారం పీవోకేలో ఆ దేశ అధ్యక్షుడు రాజ్యాంగబద్ధ అధిపతి కాగా.. ప్రధాని కార్యనిర్వాహక అధిపతిగా వ్యవహరించాలి. కానీ అలా ఏనాడూ జరగలేదు. కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాలు ఎక్కువగా పాకిస్థాన్ ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటూ వచ్చాయి. రక్షణ, విదేశాంగం, ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అంశాలు, కీలక పరిపాలనా నిర్ణయాలన్నీ ఇస్లామాబాద్ అనుమతితోనే అమలవుతాయి. పీవోకే పరిపాలనలో కూడా పాకిస్థాన్ నుంచి పంపిన అధికారుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతేకాదు, పీవోకేలో రాజకీయ వ్యవస్థపై పాకిస్థాన్ ప్రభావం ఎంత బలంగా ఉందో అక్కడి ఎన్నికల విధానం కూడా చూపిస్తుంది. శాసనసభలో కొన్ని స్థానాలు పీవోకేలో నివసించే ప్రజల కోసం కాకుండా, పాకిస్థాన్‌లో నివసిస్తున్న కశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించారు. ఈ స్థానాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విమర్శలు ఉన్నాయి. దీంతో స్థానిక ప్రజల కంటే ఇస్లామాబాద్‌కు మరింత అనుకూలంగా రాజకీయ సమీకరణాలు జరిగే పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు చెబుతున్నారు. మరో వివాదాస్పద అంశం విధేయత ప్రమాణం. పీవోకేలో ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, ఇతర రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉండే వ్యక్తులు కశ్మీర్ పాకిస్థాన్‌లో విలీనం కావాలనే సిద్ధాంతానికి మద్దతు ఇస్తామని తప్పనిసరిగా ప్రమాణం చేయాలి. భిన్నాభిప్రాయాలకు, ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనలకు అక్కడ అవకాశాలు చాలా పరిమితంగా ఉంటాయని విమర్శలు ఉన్నాయి. అలా.. ప్రపంచాన్ని నమ్మించేందుకు పాకిస్థాన్ సృష్టించిన నామ మాత్రపు రాజకీయ వ్యవస్థేనని స్పష్టమవుతోంది. ఇక భారత్ మాత్రం పీవోకేను ఎప్పటికీ తన అంతర్భాగంగానే పరిగణిస్తోంది. 1947 నుంచి ఈ ప్రాంతం పాకిస్థాన్ అక్రమ ఆక్రమణలో ఉందని కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ కూడా పీవోకే భారత భూభాగమేనని అధికారికంగా పేర్కొంటోంది. అందుకే పీవోకేకు ప్రత్యేక రాజ్యాంగం, ప్రధాని, అధ్యక్షుడు, జెండా వంటి వ్యవస్థలు ఉన్నాయనే కారణంతో అది స్వతంత్ర ప్రాంతమో, ప్రత్యేక దేశమో అయిపోదని భారత్ వాదిస్తోంది. దశాబ్దాలుగా 'ఆజాద్ కశ్మీర్' అనే పేరుతో ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. వాస్తవానికి పీవోకే రాజకీయ, పరిపాలనా, భద్రతా వ్యవస్థలన్నీ ఇస్లామాబాద్ నియంత్రణలోనే కొనసాగుతున్నాయనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. అందుకే పీవోకేలో కనిపించేది ఒక ప్రభుత్వం అయితే.. పనిచేసేది మాత్రం పాకిస్థాన్ రిమోట్ కంట్రోల్ వ్యవస్థేనని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఈగ.. యముడి మెరుపు తీగ!

**టెక్సాస్‌ను వణికిస్తున్న ఈగ**
**నిర్జీవ కణజాలం బదులు పచ్చి మాంసం తింటున్న లార్వాలు**
**పశువులతో పాటు మనుషులకూ సోకే ముప్పు**
**నిర్మూలించిన దశాబ్దాల తర్వాత మళ్లీ ముందుకొచ్చిన ముప్పు**



ఒక అడవి జాతి ప్రాణాంతక మాంసాహార ఈగ అమెరికాను వణికిస్తోంది. దీంతో అత్యవసర పరిస్థితులు, ఎగుమతులపై నిషేధాలు విధించారు. క్వారంటైన్ నిబంధనలు అమల్లోకి తెచ్చారు. సాధారణ ఈగ గుడ్ల నుంచి పుట్టే తెల్లని పురుగులు(మ్యాగట్స్/లార్వాలు) చనిపోయిన కణజాలాలను తింటే ఈ ఈగ లార్వాలు సజీవ మాంసాన్నే తింటున్నాయి. అత్యంత ప్రమాదకరమైన ఈ లార్వా పేరు 'న్యూ వరల్డ్ సరీ?క్రవార్మ్'(ఎన్‌డబ్ల్యూఎస్). ఇది సోకితే పశువులు, పందులు, మేకలు, పెంపుడు జంతువులే కాకుండా మనుషులకు కూడా ముప్పే.

### టెక్సాస్‌లో ఎమర్జెన్సీ

కొద్దిరోజుల క్రితం టెక్సాస్‌లోని పశువులు, మేకలతోపాటు న్యూమెక్సికోలోని ఒక పెంపుడు కుక్కలో సరీ?క్రవార్మ్ కేసులను గుర్తించినట్లు అధికారులు నిర్ధారించారు. టెక్సాస్ వ్యవసాయ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. టెక్సాస్‌లో పశువులు, గుర్రాల దిగుమతిని కెనడా నిషేధించింది. అంతకుముందు మెక్సికోలో ఈ కేసులు రావడంతో అమెరికా కూడా మెక్సికో నుంచి పశువుల ఎగుమతిని తాత్కాలికంగా నిలిపివేసింది.

### మాంసాన్ని కొరికి తింటాయి

గాయాలు, తెగిన గాట్లు, పేలు కుట్టిన చిన్న రంధ్రాలు లేదా చర్మం తెరుచుకున్న భాగాలపై ఆడ ఈగ వందల గుడ్లు పెడుతుంది. కొన్ని గంటల్లోనే ఆ గుడ్ల నుంచి బయటకు వచ్చే లార్వాలు బయటకు వచ్చి, బతికున్న జీవుల ఆరోగ్యకర మాంసాన్ని కొరికి తింటాయి. సకాలంలో చికిత్స అందించకపోతే.. తీవ్ర గాయాలు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వల్ల జంతువులు 7 నుంచి 14 రోజుల్లో చనిపోతాయి.

### కొత్తదేమీ కాదు..

అమెరికాకు స్క్రూవార్మ్ కొత్తదేమీ కాదు. అయితే దశాబ్దాల క్రితమే అమెరికా, మెక్సికోలు మాంసాన్ని తినే ఈ ఈగ జాతిని నిర్మూలించాయి. ఉత్తర అమెరికా సరిహద్దుల్లోకి ఇటీవల తిరిగి ప్రవేశించిన ఈ ప్రమాదకర పరాన్నజీవి.. పశుసంవర్ధక రంగానికి పెనుముప్పుగా మారింది. గతంలో స్టెరైల్ ఇన్సెక్ట్ కెక్నిక్ ద్వారా అమెరికాలో దీన్ని నిర్మూలించారు. ఇందులో భాగంగా ప్రయోగశాలలో ఉత్పత్తి చేసిన మిలియన్ల కొద్దీ సంతానోత్పత్తి చేయలేని మగ ఈగలను ప్రకృతిలోకి వదిలారు. తద్వారా వాటి సంతానోత్పత్తి ఆగిపోయింది. అయితే తూర్పు పనామాలోని డారియన్ గ్యాప్ బయోలాజికల్ బారియర్ క్వారంటైన్ జోన్ నుంచి ఈ ఈగలు తప్పించుకొని మధ్య అమెరికా మీదుగా ఉత్తర దిశగా వ్యాపించడంతో ఇప్పుడు మళ్లీ ఈ ముప్పు వచ్చింది. దీంతో టెక్సాస్‌లో కొత్తగా భారీ స్థాయిలో స్టెరైల్ ఫ్లై ప్రొడక్షన్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తున్నారు. గతంలో మనుషులకు సోకిన కొన్ని కేసుల్లో శస్త్రచికిత్స ద్వారా పురుగులను తీసేసి యాంటీ పారాసిటిక్ మందులతో నయం చేశారు.

# టీఎంసీ అంతర్విస్ఫోటనం!



ఎన్నికల ఫలితాలు వెలువడి పట్టుమని పాతిక రోజులు కాకుండానే తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ)కి వీధుల్లో హింసతో మొదలైన ఎదురుదెబ్బలు ఇంకా ఆగలేదు. తాజాగా ఇండియా కూటమి సమావేశానికి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ ఢిల్లీ వచ్చిన సోమవారం నాడే ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు తిరుగుబాటు జెండా ఎగరేసి, తమదే అసలైన టీఎంసీ అనీ, ఎన్డీయేలో ఉంటామనీ స్పీకర్‌కు లేఖ రాశారు. వారి సంఖ్య 13 మాత్రమేనని పార్టీ చెబుతోంది. ఇప్పటికే టీఎంసీ శాసనసభా పక్షం చీలి, 58 మంది ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ నాయకత్వంలో వేరు కుంపటి పెట్టారు. తమనే ప్రధాన ప్రతి పక్షంగా గుర్తించమని స్పీకర్‌కు లేఖ రాశారు. స్థానిక సంస్థల్లో రాజీనామాలకూ, గోడ దూకుళ్లకూ కొదవే లేదు. 'స్ట్రీట్ ఫైటర్'గా పేరున్న మమత ఈ అరాచకాన్ని ఆపడానికి ప్రయత్నించకపోలేదు. కానీ అదేమీ ఫలితమివ్వలేదని తాజా పరిణామాలు చెబు తున్నాయి. ఫిరాయింపులనగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన 'వైస్రాయ్ ఎపిసోడ్' అందరికీ గుర్తొస్తుంది. కానీ ఆ జాడ్యం 'వైస్రాయ్' కన్నా చాలా పాతది. 1967లో హరియాణాలో గయాలాల్ అనే స్వతంత్ర శాసనసభ్యుడు వారం రోజుల వ్యవధిలో మూడు పార్టీలు మారినప్పుడు 'ఆయా రాం... గయారాం' అనే నానుడి మొదలైంది. ఫిరాయింపులకు ఆయన ఆద్యుడు కాకపోవచ్చుగానీ, వాటితో ఆయన పేరు శాశ్వతంగా ముడిపడి పోయింది. కానీ గత రెండు దశాబ్దాలనుంచి గుంపుగా వెళ్లి అవతలి పార్టీతో అంటకాగే ఉదంతాలు లేదా సొంత పార్టీ పెట్టుకోవడం వంటివి చోటుచేసుకున్నప్పుడల్లా... ప్రభుత్వాలు కుప్ప కూలినప్పుడల్లా ఆ పాత నానుడి పోయి, 'వైస్రాయ్ ఎపిసోడ్' గుర్తుకురావటం మొదలైంది. 1995లో జరిగిన ఆ ఉదంతం వెన్నుపోటుకూ, విద్రోహా నికీ, నయవంచనకూ బండగుర్తుగా మారిపోయింది. తన మామ స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా జిల్లా పర్యటనలో ఉండగా, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి, అప్పటి రెవెన్యూ మంత్రి చంద్రబాబు తన విధేయులైన అరడజను మంది ఎమ్మెల్యేలను వైస్రాయ్ హోటల్‌లో పోగేసి, టీడీపీ చీలిపోయిందంటూ బ్రహ్మాండం బద్దలయిన స్థాయిలో అనుకూల మీడియాలో ప్రచారం చేయించుకుని, ఎమ్మెల్యేలను మభ్యపెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి ఆ సంఖ్యను పెంచుకుంటూ పోయారు. ఆయన మిత్రుడు, నాటి స్పీకర్ యనమల రామకృష్ణుడు సరేసరి... సకల వ్యవస్థలూ చంద్రబాబుకు సాగిలపడటంతో ఎన్టీఆర్ అధికారాన్ని కోల్పోయారు. కొన్ని నెలల వ్యవధిలోనే మనోవ్యథతో కన్ను మూశారు. ఇప్పటి 'రెడ్‌బుక్'లా ఆ ఉదంతానికి బాబు పేరెట్టినట్టు లేరుగానీ... ఈనాటికీ సకల రాష్ట్రాల ఫిరాయింపుదార్లకూ అదే శిరోధార్యం. 2014లో 23 మంది ఎమ్మెల్యేలను ఖరీదు చేయటం సంగతలా ఉంచి... 2024లో ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ అధికారం నుంచి వైదొలగాక కొందరు ఎంపీలతో పార్టీకీ, పదవికీ రాజీనామాలు చేయించటంద్వారా మళ్లీ ఆయనే 'నైతికత' ముసుగులో కొత్త రకం చీడకు గేట్లు తెరిచారు. మహారాష్ట్రలో 2022లో ఫిరాయింపులతో శివసేన, ఎన్సీపీలు చతికిలబడి అప్పటి మహావికాస్ అఘాదీ(ఎంవీఏ) ప్రభుత్వం కుప్పకూలింది. ఇప్పుడు విపక్షంలో ఉన్నా టీఎంసీకి అదే దుఃస్థితి ఎదురైంది. ఇదంతా మమత స్వీయ తప్పిదాల ఫలితమా... బీజేపీ చూపే ఆకర్షణల వల్లనా అని చర్చించటం వృథా. రెండూ నిజమే కావొచ్చు. కానీ మమత తప్పిదాలుంటే అవి ఇప్పుడే గుర్తుకురావటం, బీజేపీ ఆకర్షణలు చూపితే పార్టీ అధికారం కోల్పోయాకే ఎగబడటం వింత. గత నెల 4న వెలువడ్డ ఫలితాల్లో 45.92 శాతం ఓట్లతో, 208 సీట్లతో బీజేపీ అధికారంలోకి రాగా... 40.68 శాతం ఓట్లు, 80 సీట్లతో తృణమూల్ అధికారం కోల్పోయింది. అంటే ఓట్లపరంగా పెద్ద వ్యత్యాసం లేదు. కానీ టీఎంసీ ఎమ్మె ల్యేలూ, ఎంపీల్లో ఎంత అభద్రతాభావం! ఈ బాపతు ఫిరాయింపుల్ని అలా గోడదూకే వారిలో లోపించిన నైతికతగా మాత్రమే చూడటం సరికాదు. ఈ వికృత ధోరణుల్ని నిలదీసే కాలంపోయి... ఘనకార్యాలుగా, 'అపర చాణక్యం'గా అభివర్ణించే మీడియా వచ్చింది. ఇతర వ్యవస్థలూ తమకేమీ తెలియనట్టు నటిస్తున్నాయి. అందుకే ఈ గోడ దూకుళ్లు నిర్లజ్జగా సాగిపోతున్నాయి. కనుక పార్టీలు చీలిపోతే... ప్రభుత్వాలు పడిపోతే 'యూ టూ బ్రూటస్' అనుకుని ఆశ్చర్యపోవటం తప్ప ఎవరూ చేయగలిగింది లేదు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .